ఈనాడు ఖమ్మం

మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు



పెరగనున్న పొటాష్ ధరలు?

రెండు జిల్లాలపై రూ.2 కోట్ల వడ్డన

అన్నదాతలపై మోయలేని భారం

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే

అన్నదాతలపై మరో భారం పడనుంది. రోజురోజుకూ పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడిలతో రైతు మేడిపట్టే అవకాశం లేకుండా పోతోంది. ఈ పరిస్థితుల్లో పంటలకు అతి ముఖ్య పోషకమైన మ్యూరేట్ ఆఫ్ పొటాష్(ఎంఓపీ) ధరలు త్వరలో పెరగనున్నాయని ఆయా కంపెనీల ప్రతినిధులు జిల్లాలోని తమ డీలర్లకు సమాచారం అందించాయి. 50కిలోల బస్తా ఒక్కింటికి రూ.40నుంచి రూ.50ల వరకు పెరగనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం ఆయా కంపెనీల పొటాష్ 50కిలోల బస్తా ధర రూ.570ల నుంచి రూ.580ల వరకు ఉంది. ధర పెంచిన తర్వాత రూ.624లు ఉంటుందని తెలిసింది. పొటాష్ పంపిణీలో దిగ్గజమైన ఐపీఎల్ కంపెనీ తాను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పొటాష్ బస్తాలపై గరిష్ఠ చిల్లర ధరను(ఎంఆర్‌పీ) రూ.624లుగా ఇప్పటికే ముద్రించింది. ఇతర కంపెనీలు కూడా దిగుమతి చేసుకున్న పొటాష్ ధరలను పెంచనున్నాయని సంబంధిత కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. పాత నిల్వలున్న డీలర్లు, పాత ధరలకే అమ్మాల్సి ఉంటుంది. పెరిగిన ధరలను అధికారికంగా ఒకటి రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది.

అదును చూసి..: రైతులకు బాగా పొటాష్ ఎరువులు అవసరమైన సమయంలో అదను చూసి కంపెనీలు దెబ్బతీశాయి. పొటాష్‌ను ప్రధానంగా పత్తి, మిరప, వరి, చెరకు లాంటి వాణిజ్య పంటలకు అధికంగా ఉపయోగిస్తారు. వీటితో పాటు కూరగాయల, మిగతా 2వ పేజీలో





గ్రానైట్ యజమానులకు నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షలను విరమింపజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మారావు.. వివరాలు 3వ పేజీలో

ఏటేటా పడిపోతున్న ఉత్తీర్ణత, విద్యార్థుల సంఖ్య

పూర్వ ఖమ్మం జిల్లాలో 55 నుంచి 38కి తగ్గిన విద్యా కేంద్రాలు

క్షేత్ర స్థాయిలో తరగతుల నిర్వహణపై పర్యవేక్షణ కరవు



తరగతుల నిర్వహణ (పాత చిత్రం)

సార్వత్రికం.. తిరోగమనం

వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి విద్య ఒక చోదక శక్తిగా పనిచేస్తుంది. జీవితాన్ని మెరుగుపరచుకునే నైపుణ్యాల సాధనకు అక్షరాస్యత పునాది రాయి. చదువుల తల్లి సరస్వతిని నిత్యం పూజించే తెలంగాణ రాష్ట్రంలో ఇంకా 35 శాతం ప్రజలు ఆ తల్లి కటాక్షానికి నోచుకోవడం లేదు. వెనుకబాటుతనం, ఆర్థికలేమి, నియత పాఠశాలలు అందుబాటులో లేకపోవడం, సామాజిక రుగ్మతలు, ఆడపిల్లలన్న చిన్నచూపు వెరసి.. ఎంతోమంది బాలబాలికలు ఉన్నత విద్యను పూర్తి చేయలేకపోతున్నారు. మరెందరో వయోజనులు సంతకాలు సైతం చేయలేని దుస్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సార్వత్రిక విద్య ఉమ్మడి జిల్లాలో తిరోగమన దిశగా పయనిస్తుంది.

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే

రెండు జిల్లాల్లో సార్వత్రిక పదో తరగతి, ఇంటర్మీడియట్ తరగతుల నిర్వహణ అధ్వానంగా తయారైంది. అభ్యాసకులకు బోధన అందించేందుకు సదుద్దేశంలో ఏర్పాటు చేసిన కేంద్రాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక ఉనికినే కోల్పోయే పరిస్థితి దాపురించింది. మరోపక్క బోధన పేరిట సిబ్బందికి ఏటా రూ.లక్షలాది వేతనాలు చెల్లిస్తున్నారు. సార్వత్రిక చదువులు అందని ద్రాక్షలా మారుతుంది. పర్యవేక్షణాధికారులు లేకపోవడంతో ఏటేటా విద్యార్థుల సంఖ్యతోపాటు ఉత్తీర్ణత శాతం డీలా పడిపోతుంది. దీంతో అభ్యాసకులు ఉన్నత చదువులకు మక్కువ చూపించలేకపోతున్నారు. జిల్లా విద్యాశాధికారులు, ఉమ్మడి జిల్లాకు ఉన్న సమన్వయకర్త కేంద్రాల వైపు కన్నెత్తి చూడని దుస్థితి నెలకొంది. ఇష్టారాజ్యంగా నిర్వహణ చేసి మమ అనిపిస్తున్నారు. కనీసం ఆయా మండలాల ఎంఈవోలు పట్టించుకోని వైనం నెలకొంది.

నాలుగేళ్లుగా ఇదీ పరిస్థితి	2014	2015	2016	2017
పదో తరగతి విద్యార్థులు	5,208	4,445	3,766	2,316
ఉత్తీర్ణత శాతం	42.29	17.65	9.37	8.7
ఇంటర్ విద్యార్థులు	4,008	3,345	2,843	2,127
ఉత్తీర్ణత శాతం	47.49	25.68	26.32	29.10

తగ్గిన విద్యా కేంద్రాలు

ఆయా కేంద్రాలల్లో సరైన ప్రవేశాల సంఖ్య లేకపోవడంతో సార్వత్రిక అభ్యాసన కేంద్రాలను తగ్గించారు. అభ్యాసకులు విద్యా సంవత్సరం ప్రవేశంలో పదో తరగతి ప్రవేశ రుసుం రూ. 1,000, మిగతా 2వ పేజీలో

నేడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఖమ్మం రాక

రేపు అధికారులతో సన్నాహక సమీక్ష


పంచాయతీ సమరానికి సన్నద్ధం



వార్డులు: 4,320

ఖమ్మం జిల్లాలో పంచాయతీలు: 427

2011 లెక్కల ప్రకారం గ్రామీణ జనాభా: 10,60,060



కొత్తగూడెం

గ్రామ పంచాయతీ ఎన్నికల సమరానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. వచ్చే ఏడాది ఆగస్టు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించింది. మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వి.నాగిరెడ్డి అవిభాజ్య జిల్లా ఖమ్మంకు రానున్నారు. అనంతరం అక్కడ నుంచి భద్రాచలం బయలుదేరి వెళతారు. బుధవారం ఎన్నికల నిర్వహణపై ఖమ్మంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధికారులు సమావేశానికి సంబంధించిన నివేదికలను సిద్ధం చేశారు. 2013లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించారు. ఈసారి జరిగే ఎన్నికలు ఎలా నిర్వహించాలనేదానిపై ఎన్నికల కమిషనర్ బుధవారం జరిగే సమావేశంలో చర్చించనున్నారు.

అన్ని పంచాయతీల్లోనూ..

పూర్వ ఖమ్మం జిల్లా పరిధిని పరిశీలిస్తే 2013లో జిల్లాలోని మిగతా 2లో

తెరపై ఈనాడు

నర్తకి	అర్జున్‌రెడ్డి
వినోద	ఫిదా
శ్రీతిరుమల	జయ జానకీ నాయక
ఆదిత్య	వీఐపీ2
కిన్నెరసాని	వివేకం
శ్రీనివాస	నేనే రాజు నేనేమంత్రి
శ్రీసుందర్‌మ్యాక్స్	ఆనందోబ్రహ్మ

భద్రాద్రి రామాలయ వేళలు

ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కల్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీ రోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామి వారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1,100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహ స్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100

శాశ్వత సేవలు (పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామివారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ.2500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.

భద్రాచలం, న్యూస్‌టుడే

బ్రాయిలర్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	88
రిటైల్ ధర	103
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	170

నాగులవంచలో డీఎంహెచ్‌వో పర్యటన

చింతకాని, న్యూస్‌టుడే: చింతకాని మండలం నాగులవంచలో జ్వరాల పరిస్థితి సాధారణ స్థితిలో ఉందని ప్రజలు భయాందోళనలు చెందాల్సిన పని లేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎ.కొండల్‌రావు తెలిపారు. 'వణికిస్తున్న డెంగీ' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో వెలువడి కథనానికి స్పందించిన డీఎంహెచ్‌వో నాగులవంచ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో 20 రోజులుగా నడుస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. డెంగీకి వైద్యం లేదన్నారు. నివారణే మార్గం అన్నారు. అందుకు ప్రజల సహకారం కావాలన్నారు. డెంగీ దోమ వృద్ధి చేసే లార్వా పెరగకుండా నివారించాలన్నారు. అందుకు వైద్య సిబ్బందితో, పాటు ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ, పంచాయితీరాజ్ శాఖ, గ్రామస్థులు సహకారం అందించాలని చెప్పారు. డెంగీ రోగులందరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని, వైద్య శిబిరానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు గ్రామంలో 102 మంది నుంచి రక్త నమూనాలు సేకరించి రక్త ఫలకీకలు పరీక్షలకు పంపినట్లు చెప్పారు. బోనకల్లులో ఉన్న ప్లేట్‌లెట్స్ యంత్రాన్ని వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి సుబ్బారావుకు సూచించారు. ఆయన వెంట జిల్లా మలేరియా అధికారి రాంబాబు, సురేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు కథనానికి స్పందన



నాగులవంచలో అపరిశుభ్రమైన ప్రదేశాల్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కొండల్‌రావు

సార్వత్రికం.. తిరోగమనం

(మొదటిపేజీ తరువాయి) ఇంటర్మీడియట్‌కు రూ.1350 చెల్లిస్తున్నారు. 2016 విద్యా సంవత్సరంలో 55 ఉన్న కేంద్రాల సంఖ్య 2017 నాటికి 38కి కుదించాల్సిన దుస్థితి దాపురించింది. ఇందుకు ప్రధాన కారణం ఆయా కేంద్రాల్లో తరగతుల నిర్వహణ సక్రమంగా జరగకపోవడం, సమయానికి పుస్తకాలు రాకపోవడమే. దీంతో తరగతులపై ఆసక్తి అభ్యాసకుల్లో కన్పించడం లేదు. విద్యా సంవత్సరంలో వారాంతపు సెలవుదినాల్లో జరగాల్సిన 30 ముఖాముఖి తరగతుల్లో కనీసం 24 తరగతులకు హాజరు కావాలి. కానీ ఇది ఎక్కడా అమలు జరగడం లేదు. దీంతో విద్యార్థులు ఉత్తీర్ణతలో విఫలం అవుతున్నారు. రెగ్యులర్ పదో తరగతి విద్యార్థులకు విద్యా సంవత్సరంలో 220 తరగతులు నిర్వహించి, వివిధ పరీక్షలు, డిజిటల్ తరగతులు నిత్యం పర్యవేక్షణ ఉన్నా సరే ఉత్తీర్ణత సాధిచడం కష్టమవుతుంది. ఇలాంటి తరుణంలో కేవలం విద్యా సంవత్సరంలో ఉన్న 24 తరగతులు నిర్వహణ చేయకుంటే ఎలా ఉత్తీర్ణత సాధిస్తారని అభ్యాసకులంటున్నారు. ఇప్పటికైనా సక్రమంగా తరగతులు నిర్వహించి సార్వత్రిక విద్యపై ఆసక్తి పెంచాలని వారు కోరుతున్నారు. అక్టోబరు నెల నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరాన్ని అన్ని సదుపాయాలు కల్పించి, నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది

పీవీకే ఉపేందర్, కేంద్ర నిర్వాహకుడు



ప్రతీ సంవత్సరం అభ్యాసకుల సంఖ్య తగ్గుతుంది. గతంతో పోలిస్తే అభ్యాసకుల ఉత్తీర్ణత శాతం తగ్గడంతో ప్రవేశం కోసం ఆసక్తి తగ్గిపోయింది. పరీక్షా కేంద్రాలు దూర ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నారు. దీంతో విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం లేదు. సకాలంలో పుస్తకాలు రాకపోవడంతో అభ్యాసకుల్లో ఆసక్తి కూడా తగ్గిపోతోంది.

కేంద్రాలకు ప్రత్యేక బృందాలను పంపిస్తాం

బాలయ్య, సార్వత్రిక పాఠశాల డైరెక్టర్



ఈ విద్యా సంవత్సరం నుంచి నిర్వహణ కేంద్రాలకు ప్రత్యేక బృందాలను పంపిస్తాం. సకాలంలో విద్యార్థులకు పుస్తకాలు అందిస్తాం. ఇప్పటికే ఈ విద్యా సంవత్సరం పాఠ్య పుస్తకాలు సిద్ధం చేశాం. కేంద్రాలు సక్రమంగా నిర్వహణ చేసి, అభ్యాసకుల్లో సార్వత్రిక విద్యపై నమ్మకం కల్పిస్తాం.

అన్నదాతలపై మోయలేని భారం

(మొదటిపేజీ తరువాయి) పండ్ల తోటలకు, ఆయిల్‌పామ్ తోటలకు కూడా వినియోగిస్తారు. ప్రస్తుతం పత్తి పంట రెండు నెలలు దాటి పూత, పిందె దశలో ఉంది. ఇప్పుడు పంటకు పొటాష్ అవసరమైన సమయంలో పెంచి రైతుల నడ్డి విరిస్తున్నారు.

జిల్లా రైతులపై భారం.. ఖమ్మం జిల్లాలో ఖరీఫ్‌లో సుమారు 7000 మెట్రిక్ టన్నుల పొటాష్‌ను రైతులు ఉపయోగిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 13000ల మెట్రిక్ టన్నులను వినియోగిస్తారు. మొత్తం 20వేల మెట్రిక్ టన్నుల వినియోగం రెండు జిల్లాలో ఉంటుంది. ఈ లెక్కన 20వేల మెట్రిక్ టన్నులు అంటే 4లక్షల బస్తాలు. బస్తాకు రూ.50 చొప్పున పెరిగితే మొత్తం రూ.2కోట్ల భారం ఒక్క పొటాష్ వినియోగం వల్లనే రైతులపై పడుతుంది. అసలే గత ఏడాది పంటలకు గిట్టుబాటు ధరలు లభించక నష్టాలు చవిచూసిన రైతన్నలపై పెరగనున్న ధరలు మూలిగేనక్కపై తాటికాయ పడ్డట్టు ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పొటాష్ భారత దేశంలో ఎక్కడా ఉత్పత్తి చేయటం లేరు. భారత్‌లో ఉన్న ప్రముఖ ఎరువుల కంపెనీలన్నీ పొటాష్‌ను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. ప్రధానంగా బెలారస్, కెనడా, రష్యా, బ్రెజిల్ తదితర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. ఆయా దేశాలు దిగుమతి ధరలు, ముడిసరుకు ధరలు పెంచటం వల్ల ధర పెంచక తప్పటం లేదని కంపెనీల యాజమాన్యాలు వెల్లడించాయి. ఐతే ఇప్పటివరకు తమ వద్ద ఉన్న పాత నిల్వలకు పాతధరలకే విక్రయిస్తామని పేర్కొంటున్నాయి.

ఖమ్మం జిల్లాలో పంటల వివరాలు ఇలా...

పంట	సాధారణ విస్తీర్ణం	సాగుచేసిన విస్తీర్ణం (హెక్టార్లలో)
పత్తి	1,00,379	1,08,915
వరి	1,55,385	29,833
మిరప	49,043	2,290
చెరకు	4,701	2,947

జిల్లాకు సన్న యూరియా సరఫరా చేయని ప్రముఖ కంపెనీ..

వేపనూనె కలిపిన సన్న యూరియాను ఒక ప్రముఖ కంపెనీ జిల్లా రైతులకు సరిగా సరఫరా చేయకపోవటంపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తర్వాత ఈ కంపెనీ యూరియాను జిల్లాకు సరిగా సరఫరా చేయటం లేదని తెలిసింది. రైతులకు అంతగా అవసరం లేని ప్రత్యేక సూక్ష్మపోషక పదార్థాలను మాత్రం గత వేసవి నుంచే జిల్లాకు తరలించిన ఆ కంపెనీ యూరియా సరఫరాలో విఫలమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సన్న యూరియా కొరత లేకుండా సరఫరా చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

రేపట్నుంచి జిల్లాలో తుమ్మల పర్యటన

ఖమ్మం బుర్హాన్‌పురం, న్యూస్‌టుడే: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నట్లు సోమవారం క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. 30వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం గ్రామీణ మండలం నాయుడుపేట క్రాస్‌రోడ్డులో నిర్వహించే పార్టీ సమావేశంలో పాల్గొంటారు. 31వ తేదీ ఉదయం 11 గంటలకు ఇల్లెందు మండలం లచ్చగూడెంలో నిర్వహించే హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు దమ్మపేట మండలం అంకమ్మపాలెంలో నిర్వహించే నియోజకవర్గ సమావేశానికి హాజరవుతారు. అనంతరం నూతనంగా నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను ప్రారంభించనున్నట్లు క్యాంపు కార్యాలయవర్గాలు తెలిపాయి.

ఆయిల్‌పాం రైతులకు రూ. 3.22 కోట్లు విడుదల

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: ఆయిల్‌పాం రైతులకు గెలల సొమ్ములు విడుదల అయ్యాయి. ఈనెల 14 నుంచి 20 వరకూ అశ్వారావుపేట, దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ పరిశ్రమలకు గెలలు తరలించిన రెండు జిల్లాల్లోని రైతులకు సోమవారం రూ. 3,22,86,405 విడుదల అయ్యాయని టీఎస్ ఆయిల్‌ఫెడ్ ప్రాంతీయ మేనేజర్ బి.రాజశేఖరరెడ్డి తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 710 మంది రైతులు పరిశ్రమలకు తరలించిన 4555 టన్నుల గెలలకు సంభందించిన సొమ్ములు విడుదల చేశారని వివరించారు. ఈ సొమ్ములు రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ ధరలు

సరకుపేరు	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర	నమూనా
పత్తి	3000	5050	4800
ఎండు మిరప	2500	5000	3800
తాలు మిరప	1000	1500	1200
పెసలు	3000	5100	4050
కందులు	3800	4380	4000

పంచాయతీ సమరానికి సన్నద్ధం

(మొదటిపేజీ తరువాయి) అన్ని పంచాయతీల ఎన్నికలు నిర్వహించారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలు ఉన్నప్పటికి ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు అన్ని జిల్లాల నుంచి ప్రభుత్వానికి అందాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 138 తండాలు పంచాయతీలుగా చేసే ప్రతిపాదనను పంపించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం తొలి విడత నిధులు విడుదల చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రూ.17.45 కోట్లు కేటాయించారు. ప్రస్తుత సర్పంచులు బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు దాటింది. వచ్చే ఆగస్టు నాటికి పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ముగియనుంది. వచ్చిన నిధులు సద్వినియోగం చేసుకొని వీలైనన్ని అభివృద్ధి పనులు చేపట్టాలనే కృత నిశ్చయంతో సర్పంచులు ప్రణాళికలు అమలు చేస్తున్నారు.

రెండు జిల్లాల అధికారులతో ప్రత్యేక సమావేశం

2018 ఆగస్టు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ పాలక వర్గాల పదవి కాలం ముగియనుంది. అంతకంటే ముందుగానే ఏప్రిల్/మే నెలలోనే అయిదో సాధారణ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. బుధవారం ఖమ్మంలో జరిగే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సన్నాహక సమావేశానికి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈఓ సహా సంబంధిత అధికారులు హాజరుకానున్నారు. పంచాయతీ సాధారణ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించగా ఉప ఎన్నికల్లో ఈవీఎంలు వినియోగించారు. రానున్న ఎన్నికల్లో బ్యాలెట్ లేదా ఈవీఎం వినియోగంపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది. తండాలు పంచాయతీలు మారిస్తే కొత్త పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణపై కూడా సమీక్షించనున్నారు. ఎన్నికలు నిర్వహించాలంటే ముఖ్యంగా చాలా నిధులు కావాల్సి ఉంటుంది. బ్యాలెట్ పెట్టలను రెవెన్యూ శాఖ నుంచి తీసుకోవాలంటే వారికి కొంత డబ్బు చెల్లించాలి. పెట్టెల మరమ్మతులు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ తదితర పనులు చేయాల్సి ఉంటుంది. అవిభాజ్య జిల్లాలో 2013 పంచాయతీ ఎన్నికల కోసం సుమారు రూ.3.5 కోట్లు బడ్జెట్ కేటాయించారు. కొద్ది నెలల్లోనే పల్లెల్లో ఎన్నికల వేడి రాజుకోనుంది. సర్పంచి, వార్డు పదవుల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగకున్నా రాజకీయ రంగు స్పష్టంగా కన్పిస్తుంది. గత ఎన్నికల్లో ఓటమి చవిచూసిన వారు, సర్పంచి పదవికి పోటీ చేసే అవకాశం రానివారు ఇప్పటి నుంచి తమ సమీకరణాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పుడు పదవుల్లో ఉన్న వారు కూడా మరోసారి పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఎన్నికల సంఘం అనుకున్న ప్రకారం 2018 ఏప్రిల్, మే నెలలో ఎన్నికలు నిర్వహిస్తే నాలుగు నెలల ముందు నుంచి రాజకీయ పార్టీల కోలాహలం పల్లెల్లో కన్పించనుంది.

నేడు భద్రాచలం రానున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వి.నాగిరెడ్డి మంగళవారం భద్రాచలం రానున్నారు. ముందుగా అధికారులకు మంగళవారం సమావేశం ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని అధికారులకు సమాచారం అందించారు. సమావేశం బుధవారం మారడంతో మంగళవారం భద్రాచలం రానున్నారు. ఈ మేరకు రెండు జిల్లాల అధికారులకు అధికారిక సమాచారం అందజేశారు. ఆయన మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఖమ్మం చేరుకుంటారు. భోజనం అనంతరం సాయంత్రం 6 గంటలకు భద్రాచలం చేరుకుంటారు. ఆ తర్వాత రాత్రికి కొత్తగూడెం చేరుకొని బస చేస్తారు. బుధవారం ఉదయం కొత్తగూడెం నుంచి ఖమ్మం చేరుకొని రెండు జిల్లాల కలెక్టర్లతో పాటు ఇతర అధికారులతో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సన్నాహక సమావేశంలో పాల్గొనున్నారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత హైదరాబాద్ వెళ్లనున్నారు.

నిరవధిక నిరాహార దీక్షలు విరమణ

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: గ్రానైట్ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం విధించిన 28 శాతం జీఎస్టీ పన్ను 5 శాతంకు తగ్గించేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని.. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి సమస్య తీవ్రతను వివరిస్తామని భాజపా ప్రతినిధి బృందం హామీ ఇవ్వటంతో సోమవారం రాత్రి గ్రానైట్ పరిశ్రమల యజమానులు నిరవధిక నిరాహార దీక్షను విరమించారు. ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నాచౌక్‌లో జీఎస్టీ పన్ను తగ్గించాలనే డిమాండ్‌తో గ్రానైట్ పరిశ్రమల యజమానులు పారా నాగేశ్వరరావు, వేముల రవికుమార్, బాలాజీ ప్రసాద్, పాటిబండ్ల యుగంధర్, తమ్మినేని వెంకట్రావు, జొన్నలగడ్డ రవికుమార్, నజీర్, అశోక్ కొఠారి, కనకమేడల సత్యనారాయణ మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. దీక్ష శిబిరానికి సోమవారం సాయంత్రం భాజపా బృదంలో ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మారావు, భాజపా రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు సన్నే ఉదయ్ ప్రతాప్ చేరుకుని గ్రానైట్ పరిశ్రమల యజమానులతో సంప్రదింపులు జరిపారు. సెప్టెంబర్ 9 తేదీన అరుణ్‌జైట్లీ నేతృత్వంలో హైదరాబాద్‌లో జరగనున్న జీఎస్టీ మండలి



మాట్లాడుతున్న ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

సమావేశంలో గ్రానైట్ పరిశ్రమపై విధించిన జీఎస్టీ పన్ను 28 శాతాన్ని తగ్గించేలా తాము ఒత్తిడి పెంచుతామని ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్ హామీ ఇచ్చారు. గ్రానైట్ పరిశ్రమల యజమానులు కేంద్ర మంత్రికి సమస్యను వివరించే ఏర్పాట్లు చేస్తామన్నారు. భాజపా నాయకులు నిమ్మరసం అందించి దీక్షలు విరమింపజేశారు. గ్రానైట్ పరిశ్రమల యజమానులు తాళ్లూరి మధుసూధన్‌రావు, గాయత్రి రవి, పుసులూరి నరేందర్, ఖాసీం, నవులూరి రవి, మాధవరావు, ప్రసాద్, నాగేశ్వరరావు, వెంకట్‌బాబు, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పలువురి సంఘీభావం.. ధర్నాచౌక్‌లో గ్రానైట్ పరిశ్రమల యజమానులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షా శిబిరాన్ని సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ తదితరులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కేంద్రం విధించిన జీఎస్టీ పన్ను 28 శాతం నుంచి 5 శాతంకు తగ్గించాలని వారు కోరారు. లేకుంటే గ్రానైట్ పరిశ్రమ దెబ్బతిని లక్షలాది మంది కార్మికులు ఉద్యోగ, ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన గ్రానైట్ పరిశ్రమల యజమానులు, ప్రతినిధుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, హైదరాబాద్ నగర కమిటీ అధ్యక్షుడు అజయ్‌కుమార్, వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, శరాబంది దీక్షా శిబిరానికి చేరుకుని నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి మద్దతు ప్రకటించారు.

ఇక వ్యవసాయ శాఖ బలోపేతం

ఏఈవోలకు కార్యాలయాలు, రైతులకు గోదాముల నిర్మాణం

స్థల సేకరణలో రెవెన్యూ అధికారులు

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే

వ్యవసాయ శాఖ బలోపేతంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రతీ మండలంలో ఏర్పాటు చేసిన క్లస్టర్‌లలో ఏఈవోలకు నూతనంగా కార్యాలయాలు, ప్రత్యేక గోదాములు, రైతులకు సమావేశ మందిరాల నిర్మాణాలు ఒకే భవనంలో చేపట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2500 క్లస్టర్‌లలో నూతనంగా నిర్మాణాలు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈమేరకు అన్ని జిల్లాలో స్థల సేకరణ చేసేందుకు రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది.



ఎర్రుపాలెంలో ఏఈఓ కార్యాలయానికి కేటాయించిన స్థలం

ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 162 క్లస్టర్‌లు

వ్యవసాయ శాఖలో ఏర్పాటు చేసిన క్లస్టర్‌ల ద్వారా 2500 ప్రాంతాల్లో ఒకేచోట నిర్మించే భవనంలో ఏఈవో కార్యాలయం, చిన్న గోదాము, సమావేశ మందిరము నిర్మించనున్నారు. ఖమ్మం జిల్లాలో 102 క్లస్టర్‌లు ఉండగా 78 క్లస్టర్‌లకు 78 మంది ఏఈవోలు పని చేస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో 60 క్లస్టర్‌లకు 43 క్లస్టర్‌లలో 43 మంది ఏఈవోలు విధుల్లో ఉన్నారు. మధిర నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 26 క్లస్టర్‌లలో వీటి నిర్మాణాలు జరుగనున్నాయి. తొలుత ఏఈవోలను నియమించిన చోట ఈ కార్యాలయాలు నిర్మించేలా తహసీల్దార్‌ల ద్వారా స్థల సేకరణకు చర్యలు చేపడుతున్నారు.

రైతులకు సేవా కేంద్రాలుగా కార్యాలయాలు

రైతులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రతి క్లస్టర్‌లో అర ఎకరం స్థలంలో ఈ భవనాలను నిర్మించనుంది. ఈ భవనాల్లోని గోదాముల్లో భూసార పరీక్షలు, వ్యవసాయానికి వినియోగించే యంత్రాలు, రైతుల భూముల వివరాలు, పంపిణీ చేసేందుకు విత్తనాలు నిల్వ చేయనున్నారు. రైతులతో పంటలపై, సేంద్రియ ఎరువుల వినియోగంపై మాట్లాడేందుకు అనువుగా సమావేశ మందిరాలు నిర్మించనున్నారు.

సమస్యగా మారిన స్థల కేటాయింపులు

గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు లేక అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు నిలిచిపోగా, డంపింగ్ యార్డుల పనులు జరుగలేదు. ఈ క్రమంలో ఒక్కో మండలానికి ఐదు నుంచి, ఆరు క్లస్టర్‌లు ఏర్పాటు కానుండటంతో ప్రతి క్లస్టర్‌కు అర ఎకరం చొప్పున స్థలం కావాల్సి ఉంది. ఈ స్థల సేకరణ రెవెన్యూ శాఖకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికే ప్రభుత్వం కోరిన క్లస్టర్‌ల వారీగా అర ఎకరం చొప్పున స్థలాన్ని సేకరించే పనిలో రెవెన్యూ శాఖ సర్వేయర్‌ల ద్వారా చర్యలు చేపడుతోంది. తొలుత మండల కేంద్రాల్లో స్థల సేకరణ జరిపి వీటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిసింది.

'ఆత్మహత్యలే పరిష్కారం కాదు'

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: 'మానవ జీవితం ఎంతో విలువైనదని.. ఆత్మహత్యలతో నూరేళ్ల ఆయుష్షను ముగించుకోవడం సమస్యలకు పరిష్కారం కాదని' డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2017 సంవత్సరంలో 'ఒక్క నిమిషం ఆలోచనతో జీవితాన్ని మార్చుకో' అనే నినాదంతో ప్రజలను చైతన్య పరిచాలని సూచించిన నేపథ్యంలో జాతీయ ఆత్మహత్యల నివారణ సంస్థ కరపత్రాలను ముద్రించింది. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య సంస్థ కార్యాలయంలో సంస్థ ప్రతినిధి డాక్టర్ సతీష్‌బాబుతో కలిసి డీఎంహెచ్‌వో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలను మేల్కొలిపేందుకు సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రాంబాబు, మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ఐఎంఏ కార్యదర్శి బొల్లికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రచార కరపత్రాలను విడుదల చేస్తున్న డీఎంహెచ్‌వో డా.కొండల్‌రావు

ముత్తంగి రూపంలో రామయ్య దర్శనం

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి ఆలయంలో సోమవారం స్వామివారు ముత్తంగి రూపంలో దర్శనం ఇవ్వడంతో భక్తులు పులకించారు. ముత్యాలతో పొదిగిన వస్త్రాలను స్వామికి అలంకరించడంతో కనులకు పండుగ చేస్తు రామయ్య దర్శనం జరిగింది. అర్చకులు సుప్రభాతం పలికి ఆరాధన జరిపి నామార్చనలు చేశారు. వైదిక పెద్దలు చేసిన ప్రవచనం ఆకట్టుకుంది. వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేన పూజ చేసి పుణ్యాహవాచనం జరిపి కంకణ ధారణ నిర్వహించారు. కన్యాదానం చేసి ప్రవరను పఠించి సీతమ్మకు యోక్త్రధారణ నిర్వహించారు. రామయ్యకు యజ్ఞోపవీత ధారణ నిర్వహించి సమస్త మంగళ వాయిద్యాల మధ్య మాంగళ్యధారణ నిర్వహించారు. తలంబ్రాల వేడుక పరమానందం కలిగించగా దర్బారు సేవ ఆధ్యాత్మికతను చాటింది.



తగ్గని 'తాలిపేరు'

తేగడ వద్ద ఉగ్రరూపం

ప్రాజెక్టులో 10 గేట్ల ఎత్తివేత



ప్రాజెక్టు గేట్ల ద్వారా ఎగిసి పడుతున్న వరద నీరు

చర్ల, న్యూస్‌టుడే: చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులో వరద ప్రవాహం అలానే కొనసాగుతోంది. ప్రాజెక్టులో 10 గేట్లు ఎత్తివుంచి 35 వేల క్యూసెక్కుల చొప్పున వరద నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి ఏమాత్రం తగ్గని తాలిపేరు సాయంత్రానికి కాసింత తగ్గుముఖం పట్టింది. దీంతో నీటిమట్టం నిలకడగా ఉంది. జలాశయంలో 73.60 మీటర్ల స్థాయి నుంచి 72 మీటర్ల వరకు నీటిమట్టం తగ్గింది. ఎగువ ఛత్తీస్‌గఢ్‌తో పాటు తెలంగాణ సరిహద్దులో కురుస్తున్న వర్షాలకు జలాశయం ఎగువనున్న చింతవాగు, రోటెంతవాగులు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండటంతో నాలుగు గేట్లను పూర్తిస్థాయిలో(ఫ్రీఫ్లోలో) ఎత్తివుంచి వరద నీటిని దిగువకు పంపిస్తున్నారు. మరోపక్క దిగువ పగిడివాగులోను నీటి ప్రవాహం భారీగా పెరగడంతో తేగడ వద్ద 'తాలిపేరు' ఉగ్రరూపం దాల్చింది. ఇక్కడున్న లోలెవల్ వంతెన పైనుంచి వరద నీరు గోదావరిలో కలిసేందుకు ఉరకలు పెడుతోంది. ప్రాజెక్టు వద్ద వరద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా ఆదేశాలు ఇస్తున్నారు. ప్రాజెక్టు వద్ద డీజిల్ నిల్వలను సిద్ధంగా ఉంచారు. ఎగువ నుంచి వరద నీరు మరింతగా పెరిగితే మరికొన్ని గేట్లు లేపాలని అధికారులు సిబ్బందికి సూచించారు. మండలంలో విస్తారంగా వర్షం కురుస్తోంది. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తాలిపేరు ప్రాజెక్టులో వరద పరిస్థితి ఈఈ ప్రసాద్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

సత్తుపల్లి

జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో వితరణ

బేతుపల్లి (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: గంగారం జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని బేతుపల్లిలో నివాసం ఉంటున్నా వృద్ధురాలికి వంట గ్యాస్, మందులు, పాలు, పండ్లు, రొట్టెలను వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా సేవాదళ్ బాధ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో తాము అండగా ఉంటామని వృద్ధురాలికి హామి ఇచ్చామని, పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, శరత్, చందు, సాయినాథ్, సునీల్, వినోద్ పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యమ అమర వీరుల వర్ధంతి

వేంసూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ 2000లో హైదరాబాద్ బషీర్‌బాగ్ కాల్పుల్లో మరణించిన సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు సత్తెనపల్లి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిల 17వ వర్ధంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించచారు. కేజీమల్లేల సర్పంచి రామారావు, సీఐటీయూ మండల అధ్యక్షుడు బిట్రా మధుసూదనరావు, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు నివాళులర్పించి అభివాదం చేశారు.

బైపాస్ రహదారి కోరుతూ కేంద్రమంత్రికి వినతి



దత్తాత్రేయకు వినతిపత్రం అందజేస్తున్న రవీంద్ర, శ్యామ్

సత్తుపల్లి, న్యూస్‌టుడే: ఖమ్మం- అశ్వారావుపేట జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సత్తుపల్లికి బైపాస్ రహదారి కోరుతూ సోమవారం స్థానిక భాజపా నాయకులు దిల్లీలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖామంత్రి బండారు దత్తాత్రేయకు వినతిపత్రం అందజేశారు. సత్తుపల్లికి చెందిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూసంపూడి రవీంద్ర, స్థానిక పార్టీ అధ్యక్షులు భుక్యా శ్యామ్ సుందర్‌నాయక్ తదితరులు వినతిపత్రం అందజేశారు. పట్టణం నుంచి జాతీయ రహదారి విస్తరణ చేయడం వల్ల కలిగే నష్టాన్ని దత్తాత్రేయకు వివరించారు. తమ లేఖను కేంద్ర రహదారుల శాఖామంత్రి నితిన్‌గడ్కరి, జాతీయ రహదారుల విస్తరణ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని దత్తాత్రేయ తమకు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

చెరువులు నిండుగా.. జలకళ మెండుగా!

సత్తుపల్లి, న్యూస్‌టుడే

సత్తుపల్లిలో నూరుశాతం నిండిన చెరువులు ❑ పొంగి ప్రవహిస్తున్న అలుగులు

గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో సత్తుపల్లి ప్రాంతంలోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. సోమవారం సత్తుపల్లి ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. దీంతో సత్తుపల్లి మండలంలో నీటి పారుదల శాఖకు చెందిన 20 చెరువులకు గాను వేశ్యకాంతల చెరువు మినహా మిగిలిన 19 చెరువుల అలుగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ మండలంలో పంచాయతీ రాజ్ శాఖకు చెందిన చెరువులు, కుంటలు 60 ఉండగా అవి మొత్తం అలుగులు పడ్డాయి. బేతుపల్లి మేజరు చెరువు నీటి మట్టం 16.5 అడుగులు. దీని ఇన్‌ఫ్లో 800 క్యూసెక్కులు కాగా బేతుపల్లి చెరువు (అలుగు) వరద నీటి కాలువ ద్వారా 450 క్యూసెక్కుల నీరు వేంసూరు మండలంలోని చెరువులకు పంపుతున్నారు. వేంసూరు మండలంలో 85 శాతం, పెనుబల్లి మండలంలో 70 శాతం, కల్లూరు మండలంలో 80 శాతం, తల్లాడ మండలంలో 80 శాతం చెరువులు నిండాయి. సోమవారం కురిసిన భారీ వర్షం కారణంగా సత్తుపల్లి సింగరేణి ఉపరితల గనిలో నీరు చేరటంతో మట్టి, బొగ్గు వెలికితీత పనులకు ఆటంకం ఏర్పడింది.



సత్తుపల్లిలో సోమవారం పొంగి ప్రవహిస్తున్న తామర చెరువు అలుగు



సత్తుపల్లి శివారులో పరవళ్లు తొక్కుతున్న బేతుపల్లి వరద కాలువ

స్వచ్ఛభారత్‌లో చురుగ్గా పాల్గొనాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఆర్వీ సుబ్రహ్మణ్యం

పెనుబల్లి, న్యూస్‌టుడే: సాక్షర భారత్ గ్రామ సమన్వయకర్తల సమావేశం సోమవారం మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో మండల సమన్వయ కర్త బాణోతు జాను అధ్యక్షతన సాగింది. ఈ సమావేశానికి హాజరైన ఎంపీడీవో ఆర్వీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... గ్రామాలలోని లోక్ శిక్ష కేంద్రాలలో రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి బహిరంగ మల విసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దాలని సూచించారు. సమావేశంలో ఈవో ఆర్డీ నాగేశ్వర్‌రావు, కార్యదర్శి నీరజ పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారుల దాడులు ఆగాలి

పెనుబల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోడు సాగుదారులు సోమవారం వీఎం బంజరులోని సీపీఎం కార్యాలయం నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ప్రదర్శన చేసి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వ్యకాస మండల అధ్యక్షుడు పోతిన సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వేదగిరి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద గిరిజనులు గత 20 ఏళ్లుగా మండలంలో పోడు కొట్టి వ్యవసాయం చేసుకుంటున్న వారికి ప్రభుత్వం హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగు చేస్తున్న పంటలను అటవీ శాఖాధికారులు నాశనం చేయటం దారుణమని, అలాగే గిరిజనులపై దౌర్జన్యాలకు పాల్పడటం నిలిపివేయాలన్నారు. బంగారు తెలంగాణ అంటే పేదలను సాగు చేస్తున్న పంటలను నాశనం చేసి కేసులు నమోదుచేయడమేనా అని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్ రావు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి చిమటా విశ్వనాథం, రాజినేని మంగమ్మ, వడ్డిగ బజారు, పోతిన కొర్రాయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు షేక్ ఖాసీంబీ, రైతు సంఘం మండల నాయకుడు ఎన్.ప్రతాప్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బి.బ్రహ్మాచారి, పూజల పోతురాజు, జొన్నలగడ్డ రమణయ్య తదితరులున్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట పోడు సాగుదారుల ధర్నా

30న ఎస్సీ లబ్ధిదారుల ఎంపిక

సత్తుపల్లి, న్యూస్‌టుడే: సత్తుపల్లి పట్టణ పరిధిలో షెడ్యూల్ కులాల కో-ఆపరేటివ్ సొసైటీ తరపున రుణాల కోసం మంజూరు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ఈ నెల 30న జరగనుందని నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగనుందన్నారు.

మండల స్థాయి క్రీడలు ప్రారంభం

కల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక మేజరు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి క్రీడలను జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎం.చెన్నారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. రెండు రోజులపాటు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు చెన్నారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు వీరరాఘవయ్య, నర్సయ్య, ఆదర్శ్, చిన్ని, జయరావు, ముత్యమయ్య, మహేశ్, బెజవాడ శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మండల క్రీడల్లో కబడ్డీ ఆడుతున్న చిన్నారులు

సత్తుపల్లిలో తెదేపా సంబురాలు

సత్తుపల్లి, న్యూస్‌టుడే: నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నికలో తెలుగు దేశం పార్టీ విజయం పట్ల సోమవారం సత్తుపల్లిలో ఆ పార్టీ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మిఠాయిలు పంచుకొని సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గొర్ల సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు దొడ్డా శంకరరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వల్లభనేని పవన్, లక్ష్మాచారి, రఘు, పాషా తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలలో భూమా బ్రహ్మానంద రెడ్డి గెలుపుతో సోమవారం తల్లాడలో తెదేపా నాయకులు సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు దూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుండ్ల నాగయ్య, మొక్కా కృష్ణార్జున్, యల్లంకి వెంకటయ్య పాల్గొన్నారు.

కల్లూరు, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘనవిజయం సాధించటం పట్ల మండల తెదేపా శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. స్థానిక తెదేపా మండల అధ్యక్షులు కాటంనేని వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంపిణీ చేశారు. గొర్రెపాటి రాధయ్య, బోబోలు లక్ష్మణ్‌రావు, కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిలో మిఠాయిలు పంచుతున్న తెదేపా నాయకులు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

సత్తుపల్లిలో ఫొటోగ్రాఫర్ల సంబురాలు

సత్తుపల్లి, న్యూస్‌టుడే: సత్తుపల్లి డివిజన్ ఫొటో, వీడియో గ్రాఫర్ల మహాసభ సోమవారం సత్తుపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులతో కలసి సంబురాలు నిర్వహించారు. సత్తుపల్లి సీఐ వెంకటనరసయ్య, ఎస్సై వసంతకుమార్‌లు అతిథులుగా ప్రసంగించారు. ఫొటోగ్రఫీ అన్ని రంగాలకు అవసరమైందన్నారు. ఫొటో వాస్తవ దృక్పథంతో ఉన్నందున దాని అవసరం అన్ని వర్గాలకు ఎంతో అవసరమన్నారు. సంఘ జిల్లా అధ్యక్షులు వేముల నరసింహారావు మాట్లాడుతూ ఫొటోగ్రఫీలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. సంఘ మండల అధ్యక్షులు మరికంటి రాము సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు రాఘవాచారి, హరీంద్రనాథ్, మోహన్, కోటేశ్వరరావు, కల్కి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా నిర్వహించారు.



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో సీఐ, ఎస్సై, సంఘ బాధ్యులు

ఎన్టీఆర్ కాలువ నిర్మాణ దశపై తుమ్మల ఆరా

వేంసూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండల తెరాస నాయకులు సోమవారం హైదరాబాదులో పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నాయకులతో ఎన్టీఆర్ కాలువ నిర్మాణ స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. కల్లూరుగూడెం ఫీడర్ ఛానల్ నిర్మాణం జరుగుతోందని నాయకులు మంత్రికి వివరించారు. ఫీడర్‌చానల్ నిర్మాణంలో అభ్యంతరం తెలిపిన రైతులతో మంత్రి స్వయంగా మాట్లాడి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని పరామర్శించిన వారిలో వేంసూరు సర్పంచి తక్కెళ్లపాటి గోపాలకృష్ణ, సొసైటీ మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, డైరెక్టర్ యాకూబు, మాజీ ఉపసర్పంచి మల్లెల్లి నాగేశ్వరరావు, ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం, కిన్నెర వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఘనంగా సహస్ర దీపాలంకరణ

వీఎం బంజర్(పెనుబల్లి), న్యూస్‌టుడే: వీఎం బంజర్‌లోని వంగా సుబ్బయ్య వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం రాత్రి సహస్ర దీపాలంకరణ వైభవంగా సాగింది. మహిళలు, భక్తులు హాజరై దీపాలను వెలిగించారు. సోమవారం తాళ్లపెంటలో వినాయక విగ్రహాలను డప్పు, వాయిద్యాలు యువకుల నృత్యాలతో ఊరేగించి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

జయజయ శుభకర వినాయక

దీపాల కాంతుల్లో గణపయ్యకు ఘనంగా పూజలు ప్రసన్న గణపతి క్షేత్రంలో 1500 కేజీల లడ్డూ ఏర్పాటు

సత్తుపల్లి, న్యూస్‌టుడే: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని మండపాల్లో వినాయక విగ్రహాలను వివిధ అలంకరణలలో తీర్చిదిద్దారు. అధ్యాత్మిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున సాగాయి. వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మసీదురోడ్డులో, పట్టణ శివారులోని ప్రసన్న గణపతి క్షేత్రంలో గణనాథుడిని వస్త్రాలతో అలంకరించారు. 15వ ఏట ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 1500 కేజీల లడ్డును ఏర్పాటు చేశారు. దీనిని సెప్టెంబర్ 4న పట్టణంలో ఇంటింటికీ పంచనున్నట్లు నిర్వాహకులు కూసంపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఆసన్నగూడెం భజన బృందంచే అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వీరభద్రంచే అధ్యాత్మిక ప్రవచనాలు అందజేశారు. హనుమాన్ నగర్, బైపాస్‌రోడ్డు, వెంకటేశ్వర టాకీస్‌రోడ్డు, సిద్ధారం రోడ్డు, జలగం నగర్ తదితర చోట్ల పార్వతీ తనయుడ్ని వివిధ అలంకరణలలో తీర్చిదిద్దారు. కృష్ణమందిరం గణపతి రాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. రుద్రాక్షపల్లికి చెందిన సోనాలి డాన్స్ ఆకాడమీ వారిచే రామాలయంలో వాసవీ గణపతి క్షేత్రంలో సంస్కృతిక కార్యక్రమాలు సాగాయి.

నిమజ్జన సన్నాహక సమావేశం

సత్తుపల్లి, న్యూస్‌టుడే: గణేశ్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం విజయవంతానికి సహకరించాల్సిందిగా కల్లూరు ఏసీపీ రాజేశ్ కోరారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో సంబంధిత అధికారులు, అనధికారులతో ఆయన నిమజ్జన సన్నాహక సమావేశం నిర్వహించారు. నిమజ్జన సమయంలో చెరువుల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఇందుకు సంబధించి వివిధ శాఖల అధికారుకు బాధ్యతలు అప్పగించారు. కల్లూరు ఏసీపి పరిధిలోని 5 మండలాల్లో మొత్తం 414 చోట్ల విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు రాజేశ్ తెలిపారు. సత్తుపల్లి ప్రాంతంలోని విగ్రహాలు స్థానిక బేతుపల్లి చెరువులో ఎక్కువగా నిమజ్జనం చేసే వీలున్నందున ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా తగు జాత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. సెప్టెంబర్ 2 నుంచి 4 వరకు 150 వరకు విగ్రహాలు ఈ చెరువులో నిమజ్జనం చేయనున్నారు. సమావేశంలో సీఐ వెంకటనరసయ్య, తహసీల్దారు పుల్లయ్య, ఎంపీడీవో రవి, సింగరేణి ప్రాజెక్టు మేనేజరు వెంకటేశ్వర్లు, విద్యుత్తుశాఖ ఏఈ ప్రభాకర్, నీటి పారుదల అధికారులు మరియన్న, వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.



సత్తుపల్లి గణపతి మండపంలో భద్రీనాథ్ సెట్టింగు



నారాయణపురంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఊరేగింపు సందర్భంగా యువత నృత్య సందడి

గ్రామగ్రామాన పూజలు, అన్నదానాలు

కల్లూరు, న్యూస్‌టుడే: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో గణపతికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించడంతోపాటు ఆన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా గణపతికి పూజలు చేశారు. కార్యక్రమంలో దిశా సభ్యులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు జర్పుల లీలావతి, సర్పంచి తరుమణి పద్మావతి, కల్లూరు ఉపసర్పంచి బొలగాని తిరుపతిరావు, కీసర వెంకటేశ్వరరెడ్డి, భరోత్‌రాము తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో సోమవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షులు కాటంనేని వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో పోట్రు రాజేశ్, కె.మారేశ్, రాంబాబు, విజయరావు, జి.ప్రసాద్, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ, న్యూస్‌టుడే: గ్రామాల్లో బొజ్జ గణపయ్యకు భక్తులు ఘనంగా పూజలను నిర్వహిస్తున్నారు. గణేశ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాథుని వద్ద లడ్డూలను ఏర్పాటుచేసి పాటలను నిర్వహించారు. విద్యుత్తు దీపాలతో గణపతిని అలంకరించారు. గణపతి మండపాలు భక్తులతో సందడి మారాయి. గణేశ్‌ల నిమజ్జనాల సందర్భంగా వినాయకులను ట్రాక్టర్‌పై ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. నిమజ్జనాల సందర్భంగా యువకులు రంగులు చల్లుకుంటూ నృత్య ప్రదర్శనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. భక్తులు గణనాథునికి నారికేళం సమర్పించారు.

అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్యశాలల్లో ఎంఆర్ టీకాలు

కల్లూరు,న్యూస్‌టుడే : ఎంఆర్ టీకా వేయించుకోవాల్సిన వారు స్థానిక అంగాన్‌వాడీ కేంద్రంలోగానీ, వైద్యశాలలో గానీ సంప్రదించాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో భాస్కర్‌నాయక్ తెలిపారు. సోమవారం కల్లూరులో 19 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ టీకాను చిన్నారులకు అందిస్తున్న క్రమంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో 10,285 మంది చిన్నారులకు టీకాను అందించామని, ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేసే కార్యక్రమం దాదాపుగా పూర్తి చేశామని తెలిపారు. టీకాలు వేసే సమయంలో పాఠశాలకు హాజరుకాని చిన్నారులు స్థానిక పీహెచ్‌సీలను, అంగన్‌వాడీ కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు టీకా వేయించాలని సూచించారు. స్థానిక వైద్యాధికారి మాధవి, సీహెచ్‌వో రేవతి, హెచ్‌ఈవో వెంకట నారాయణ, హెచ్‌ఎస్ పెద్దపుల్లయ్య, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధారం (సత్తుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని సిద్ధారం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వైద్య సిబ్బంది తట్టు, రూబెల్లా టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మోరంపూడి ప్రమీలా రాణి ప్రసాద్, ఉపసర్పంచి గద్దల శ్రీరాములు, ఎస్ఎంసీ ఛైర్మన్ ఎన్.అశోక్, వైస్ ఛైర్‌పర్సన్ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు బి.మధుసూదన్‌రాజు, ఆరోగ్య సిబ్బంది రత్నకుమారి, ప్రమీలారాణి, నర్సమ్మ పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎంఆర్ టీకాను పరిశీలిస్తున్న భాస్కర్‌నాయక్

అటవీప్రాంతంలోని బాలలకు ఎంఆర్ టీకాలు

మండాలపాడు(పెనుబల్లి)న్యూస్‌టుడే: మండలంలోని మండాలపాడు పంచాయతీలోని చౌడవరం అటవీ ప్రాంతంలో నివాసమంటున్న ఆదివాసీల పిల్లలకు సోమవారం మీజిల్స్, రూబెల్లా టీకాల కార్యక్రమం ఆరోగ్య కార్యకర్తలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో జ్వరాల రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆదివాసీలకు వివరించారు. జ్వరాల తీవ్రత ఉన్న సమయంలో స్థానిక ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు. అలాగే ప్రస్తుతం ఎంఆర్ టీకాను పిల్లలందరికీ వేయించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎస్ ప్రకాశరావు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కరివేద సాగుతో సత్ఫలితాలు

కందుకూరు(వేంసూరు), న్యూస్‌టుడే: కరివేద పద్ధతిలో వరి సాగు చేయడం వలన సాగు వ్యయం, నీరు ఆదాతోపాటు అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా మండల పరిధిలోని కందుకూరులో కరివేద పద్ధతిలో సాగు చేస్తున్న వరి పంటను ఆయన పరిశీలించారు. కందుకూరు గ్రామంలో కరివేద పద్ధతిలో వరిపంట సాగుచేసే 70మంది ఎస్సీ రైతులను ఎంపిక చేశామన్నారు. విభిన్న పద్ధతుల్లో వరి సాగుచేస్తున్న రైతులకు వారం రోజుల్లో ప్రోత్సాహక ఉత్పాదకాలు అందజేయనున్నట్లు ఏవో తెలిపారు. కరివేద పద్ధతిలో కూలీల కొరతను అధిగమించి తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంట విత్తుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు నీటియాజమాన్యం, ఎరువుల వినియోగంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతు గొర్ల సత్యనారాయణరెడ్డి, రైతులు తుంగా రవి, తుంగా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో రైతులకు సూచనలిస్తున్న ఏవో



ఈవోఆర్డీ సుందర్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న పీవైఎల్ నాయకులు

వ్యాధులను అరికట్టాలని పీవైఎల్ వినతి

తల్లాడ, న్యూస్‌టుడే: గ్రామాల్లో సీజనల్ వ్యాధులను అరికట్టాలని కోరుతూ ప్రగతి శీల యువజన సంఘం(పీవైఎల్) ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ ఈవోఆర్డీ సుందర్‌రెడ్డి వినతిప్రతం అందించారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర నాయకుడు షేక్ లాల్‌మియా మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించిందని, దీని వల్ల జ్వరాలు అధికంగా వ్యాపిస్తున్నాయని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం లోపించడం, డ్రయిన్లలో మురుగు నీరు నిల్వ ఉండడం, తాగునీరు కలుషితం కావడంతో గ్రామాల్లోని ప్రజలు మలేరియా, డెంగీ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమై సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీవైఎల్ కల్లూరు, వైరా డివిజన్ కార్యదర్శి జి. సహదేవ, లక్ష్మణ్, కృష్ణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'లో బాధితుల ఏకరవు

సమస్యల తక్షణ పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ లోకేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఖమ్మంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు అందించి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ఈ



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ లోకేశ్‌కుమార్

సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులాల అభివృద్ధికి కేటాయించిన ప్రత్యేక అభివృద్ధి నిధుల భౌతిక, ఆర్థిక కేటాయింపులను తమ శాఖాధిపతుల నుంచి తెప్పించుకుని శనివారంలోగా నివేదిక అందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 15.45 శాతంగా ఉన్న ఎస్సీ జనాభాకు రాష్ట్ర అభివృద్ధి ఫండ్ రూ. 88 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఎస్సీల అభివృద్ధికి 41 శాఖలకు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేసి లబ్ధి చేకూర్చాలన్నారు. రెవెన్యూ శాఖలో 198 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరం పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ హన్మంత్ కొడింబా, జడ్పీ సీఈఓ మారుపాక నాగేశ్, డీఆర్వో శివశ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధితుల నివేదన..

బోనకల్లు మండలం రాపల్లె రెవెన్యూ పరిధిలోని పంట భూములకు వైరా రిజర్వాయర్ నుంచి సాగునీటిని సరఫరా చేసే పంట కాలువను 300 మీటర్ల పొడవునా పూడ్చేయటంతో 50 ఎకరాలకు సాగునీటి సరఫరా నిలిచిపోయిందని, వెంటనే దాన్ని పునరుద్ధరించాలని ఆయకట్టు రైతులు తోట శ్రీనివాసరావు, హన్మంతరావు, కళావతి, లలితకుమారి, శ్రీకాంత్, పుల్లారావు, లక్ష్మి, పూర్ణయ్య, రవికుమార్ తదితరులు ఫిర్యాదు చేశారు. వెంటనే బోనకల్లు తహసీల్దార్‌తో కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడి కాలువను పునరుద్ధరించాలని ఆదేశించారు. కాలువ పూడ్చిన వ్యక్తిపై పీడీ చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు.

సత్తుపల్లి మండలం తుమ్మూరు గ్రామంలోని తన వ్యవసాయ భూమికి పాసుపుస్తకాలు జారీ చేయకుండా తహసీల్దార్ జాప్యం చేస్తున్నారంటూ దమ్మపేట మండలం ముష్టిబండకు చెందిన చిలుకుర్తి పద్మ విన్నవించారు.

తన పొలం పక్కనున్న రైతు బోరు వేయటంతో తన బోరు ఎండిపోయిందని, తాను మరో బోరు వేసుకునేందుకు అనుమతి ఇప్పించాలని కోరుతూ కూసుమంచి మండలం లోక్యాతండాకు చెందిన వడ్తియా కృష్ణ వినతిపత్రం అందించారు.

ఖమ్మం బుర్హాన్‌పురం రెవెన్యూలో సుమారు 1300 చదరపు గజాల స్థలం క్రమబద్ధీకరణకు జీఓ నెం. 59 ప్రకారం రెండేళ్ల క్రితం రూ. 13 లక్షలు అర్బన్ తహసీల్దార్‌కు బ్యాంక్ డీడీ రూపంలో చెల్లించానని, నేటి వరకు పని పూర్తికానందున తన డబ్బు తిరిగి ఇప్పించాలని వి. సోమేశ్వరరావు వినతిపత్రం అందించారు.

గత మూడేళ్ల నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత రుణాలు, ఫెడరేషన్లకు సంబంధించి ఎంపిక చేసిన లబ్ధిదారులు, సొసైటీలకు మంజూరైన రుణాలకు సంబంధించి నేటి వరకు నిధులు విడుదల కానందున తీవ్ర ఆందోళన చెందుతున్నారని, బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు చేసి, బ్యాంక్ కాన్సెంట్ తీసుకొచ్చి ఇచ్చారని, బీసీలకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ప్రతాప్, భాజపా అనుబంధ ఓబీసీ మోర్చా ప్రతినిధులు మద్దిశెట్టి సామేలు, వెంకటనర్సయ్య, వరదరాజు, బ్రహ్మయ్య వినతిపత్రం అందించారు.

కల్లూరు మండలం చిన్నకోరుకొండిలో ఉమ్మడదేవరపల్లి ఎన్నెస్పీ సబ్‌మైనర్ కాలువను మేకల రామారావు పూడ్చేశారని, దీంతో కాలువ కింద పంట భూములకు సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని కె. రమేశ్ కోరారు.

ముదిగొండ మండలం అమ్మపేటలో ఒక ప్రైవేట్ పాఠశాలకు చెందని బస్సులకు ఖమ్మంలోని ఆర్టీఏ కార్యాలయంలోని కొందరు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు జారీచేశారని, ఆ తర్వాత రద్దు చేశారని. . అయినా బస్సులు నడుస్తున్నాయని ముదిగొండ మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు మునేశ్ ఫిర్యాదు చేశారు.

క్షుణ్ణంగా విచారించాలి: సీపీ

ఖమ్మం నేరవిభాగం: ప్రజా ఫిర్యాదులపై క్షుణ్ణంగా విచారణ జరిపి నివేదికలు సమర్పించాలని ఖమ్మం పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆదేశించారు. సోమవారం ఖమ్మం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ ప్రజాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు పలువురు వ్యక్తిగత, భూవివాదం, ఆర్థిక పరమైన సమస్యలను సీపీకి వివరించారు. ఆయన వెంటనే సంబంధిత ఠాణాల ఎస్‌హెచ్‌వోలతో మాట్లాడి విచారణ చేపట్టాలని సూచించారు.

'తన తల్లికి చెందిన ఇంటి స్థలాన్ని తానే కొనుగోలు చేశాను. ఆ స్థలాన్ని అప్పగించకుండా సోదరులిద్దరూ తన తల్లిని ఇబ్బంది పెడుతున్నారని' నేలకొండపల్లికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.

మతిస్థితిమితం కోల్పోయిన తన భర్త ఎటో వెళ్లిపోయాడని.. ఆస్తి పంపకాల్లో ఆయనకు రావాల్సిన భూమిని సోదరుడు అడ్డదారిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని బాధిత మహిళ విన్నవించారు

తన యాజమాన్య హక్కు ఉన్న భూమి వేరొకరు ఆక్రమించుకుని సాగుచేస్తున్నారని.. ఇదేమిటని అడిగితే దాడులు చేస్తున్నారని కారేపల్లికి చెందిన ఓ వ్యక్తి వాపోయారు.

తమ స్థలంలో ఇంటిని నిర్మిస్తుండగా కొందరు వ్యక్తులు అడ్డుపడుతున్నారని ఆరోపిస్తూ ఖమ్మం నగరానికి చెందిన ఓ వ్యక్తి సీపీని కలిశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఉసురు తీసిన లారీ

ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

ములకలపల్లి, న్యూస్‌టుడే: రోడ్డుపై గొర్రెలు తోలుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఓ లారీ ఢీ కొన్న దుర్ఘటన సోమవారం మండల పరిధిలోని మాధారం గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.. వీరితో పాటు మేకలపైకి లారీ దూసుకెళ్లగా ఏడు మేకలు మృత్యువాత పడ్డాయి. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలంలోని రాజలింగాల గ్రామానికి చెందిన ఇర్పా వెంకన్న(48) రెండేళ్లుగా ములకలపల్లి మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన రాజు మామిడితోటలో కాపలాదారుగా పని చేస్తున్నాడు. మామిడి తోట యజమాని రాజుకు గొర్రెలూ ఉండటంతో వెంకన్న వాటి నిర్వాహణ చూసుకుంటూ జీవనం కొనసాగిస్తాడు. ఒడ్డురామవరం గ్రామానికి చెందిన బానోతు కుమార్ అనే మరో వ్యక్తి మేకల కాపరి. ఇద్దరూ మాధారం అడవులలో జీవాలను మేపుకుని పూసుగూడెం వైపు రోడ్డుపై తోలుకెళుతుండగా దమ్మపేట నుంచి పాల్వంచ వైపు వస్తున్న లారీ వెనుక నుంచి ఇద్దరిపైకి దూసుకెళ్లింది. ఇర్పా వెంకన్న అక్కడికక్కడే మృతి చెందాడు. బానోతు కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరితో పాటు మేకలపైకి లారీ దూసుకెళ్లగా ఏడు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. తీవ్రంగా గాయపడిన బానోతు కుమార్‌ను పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పాల్వంచ వైపు పారిపోతుండగా పోలీసులు పాల్వంచలోని దమ్మపేట సెంటర్‌లో లారీని పట్టుకొని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ములకలపల్లి హెడ్ కానిస్టేబుల్ పుల్లారావు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సూదిమందు వికటించి మహిళ మృతి

కారేపల్లి, న్యూస్‌టుడే: ఇంజక్షన్ వికటించి మహిళ మృతి చెందిన ఘటన సోమవారం కారేపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మాదారం పంచాయతీ, కొత్తతండాకు చెందిన భూక్య విజయ(41) కొద్దిరోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతుంది. ఆమెకు డయాబెటీస్ వ్యాధి కూడా ఉంది. భర్త లక్ష్మణ్ రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందటంతో పుట్టిల్లు పోలంపల్లిలో పిల్లలతో ఉంటూ కూలీ పనులు చేసుకుంటుంది. ఇదిలా ఉండగా జ్వరంతో బాధపడుతున్న విజయ కారేపల్లిలో ప్రైవేటు వైద్యుడు డా. రాఘవులు వద్దకు చికిత్స కోసం వచ్చింది. ఈ క్రమంలో విజయకు వైద్యుడు ఇంజిక్షన్ రాసిచ్చారు. దాన్ని తీసుకుని నర్సు వద్దకు వెళ్లగా ఆమె విజయకు సూది వేసింది. వేసిన కొద్ది సమయంలోనే కిందపడి కొట్టుకుంటూ విజయ స్పృహకోల్పోయింది. భయంతో నర్సు వైద్యునికి విషయం తెలిపింది. పరీక్షించిన వైద్యుడు ఆమె చనిపోయినట్లుగా తెలిపాడు. విజయకు వివాహమైన కూతురు సింధూ, ఇద్దరు కుమారులు జశ్వంత్, కృష్ణ ఉన్నారు.



మృతదేహం వద్ద రోదిస్తున్న పెద్ద కుమారుడు (పక్కన జశ్వంత్), బంధువులు



విజయ మృతదేహం

బంధువుల ఆందోళన

విజయ మృతి వార్త తెలుసుకున్న గ్రామస్థులు వైద్యుడితో వాగ్వాదానికి దిగారు. సరిగ్గా వైద్యం చేయకనే బాధితురాలు మృతిచెందిందని, అర్హతలేని నర్సులతో నడుస్తున్న వైద్యశాల గ్రామంలో ఉండటానికి వీలులేదన్నారు. గతంలో కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకానొక దశలో వైద్యశాలలో సామగ్రి ధ్వంసం చేసేందుకు యత్నించారు. గ్రామానికి చెందిన యువకులు మాటల యుద్ధానికి దిగటంతో పరిస్థితి గందరగోళంగా మారింది. విషయం తెలుసుకున్న హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్‌నాయక్, కానిస్టేబుళ్లు వైద్యశాలకు చేరుకుని బందోబస్తు చేశారు. సర్పంచి భద్రు, గ్రామస్థులతో కలిసి వైద్యుడితో మాట్లాడారు. బాధిత కుటుంబానికి పరిహారాన్ని ఇచ్చేందుకు సదరు వైద్యుడు అంగీకరించాడు.



ఆందోళన చేస్తున్న బంధువులు

వైద్యశాలలో మరణించబట్టే పరిహారం

ఈ ఘటనపై వైద్యుడు రాఘవులు విలేకరులతో మాట్లాడుతు విజయ తమ దగ్గర ఇంజిక్షన్ తెచ్చుకోలేదని, ఆమె బయట నుంచి ఇంజిక్షన్ తెచ్చుకుందన్నారు. గతంలోనూ బయట నుంచి ఇంజిక్షన్ తెచ్చుకుని కారేపల్లి వచ్చినప్పుడు తమ నర్సు వద్ద చేయించుకునేదన్నారు. ఘటనకు కారణం తాను కాదని, తమ వైద్యశాల ప్రాంగణంలో విజయ మరణించిందన్న కారణంతో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు అంగీకరించానన్నారు. ఈ ఘటనపై సీఐ సాంబరాజు మాట్లాడుతూ మూర్ఛవ్యాధి చూపించుకునేందుకు తన సోదరి వైద్యశాలకు వెళ్లిందని ఆ క్రమంలోనే అకస్మాత్తుగా కిందపడిపోయి మరణించిందని విజయ సోదరుడు గుగులోతు లక్‌పతి ఫిర్యాదు ఇచ్చాడు. ఈ మేరకు కేసు నమోదుచేశామని సీఐ పేర్కొన్నారు.

బాలికను మోసగించి...
నడిరోడ్డుపై వదిలేసి..!

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆపై మోసం చేసి నడిరోడ్డుపై వదిలేసిన ప్రబుద్ధుని వైనం ఇది. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అన్నపూర్ణ, బాధిత బాలిక కథనం ప్రకారం.. దమ్మపేట మండలం మారప్పగూడేనికి చెందిన 14 ఏళ్ల బాలిక తల్లితండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. ఈ నేపథ్యంలో అదే మండలం లంకాలపల్లికి చెందిన వీరభద్రం పెళ్లి చేసుకుంటానని లంకాలపల్లికి తీసుకెళ్లాడు. కొంతకాలం తన ఇంటివద్దనే ఉంచిన తరువాత ఏమైందో ఏమోగాని సోమవారం ద్విచక్రవాహనంపై తీసుకొచ్చి మందలపల్లి కూడలిలో వదిలిపెట్టాడు. దిక్కుతోచని స్థితిలో ఆటోలో ఆ బాలిక అశ్వారావుపేటకు చేరుకుంది. ఈ స్థితిలో ఉన్న ఆమెను పోలీసులు, కొంతమంది స్థానికులు ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు బి.అన్నపూర్ణ ఆబాలికను స్థానిక అమ్మ సేవాసదనానికి తరలించారు. ఇదిలా ఉండగా బాలికను మోసగించిన వ్యక్తిపై ఐసీడీఎస్ అధికారులు పోలీసులకు ఏవిధమైన ఫిర్యాదు చేయలేదు. పోలీసులూ ఎలాంటి కేసు నమోదు చేయలేదు. ఈ అంశంపై సీఐ టి.రవికుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఐసీడీఎస్ అధికారులు ఫిర్యాదు చేయలేదని, వారు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని తెలిపారు. బాలికను మోసగించిన అంశంపై అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

చెల్లని చెక్కు కేసులో
కానిస్టేబుల్‌కు ఆరు నెలల జైలు

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో నిందితుడైన ఓ పోలీస్ కానిస్టేబుల్‌కు 6 నెలల జైలు శిక్షను ధ్రువపరుస్తూ జిల్లా న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు.. ఖమ్మం పట్టణానికి చెందిన ఇ.కిషోర్‌కు చెల్లించాల్సిన నగదుకు సంబంధించి ఏన్కూర్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసే జి.రవి చెక్కు రాసిచ్చాడు. ఆ చెక్కు చెల్లకపోవడంతో కిషోర్ కేసును దాఖలు చేశారు. 2016, ఆగస్టు 16న ఈ కేసును విచారించిన ఖమ్మం ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి రవికి 6 నెలల జైలు శిక్ష విధించారు. ఫిర్యాదికి రూ.2.80 లక్షలు చెల్లించాలని తీర్పుచెప్పారు. ఈ తీర్పును రవి సవాల్ చేస్తూ జిల్లా కోర్టులో అప్పీలు దాఖలు చేశారు. తాజాగా మరోమారు ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి లక్ష్మణ్.. కింది కోర్టు తీర్పును ధ్రువీకరించారు. నిందితుణ్ని అరెస్టు చేసిన పోలీసులు న్యాయమూర్తి ఆదేశాల మేరకు స్థానిక జైలుకు పంపారు. కోర్టు చర్యలతో పాటు గత మూణ్నెళ్లుగా ఉద్యోగ విధుల నుంచి రవి తప్పించుకుని తిరుగుతున్నారు. ఆయన కుటుంబం గత పదేళ్లుగా హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రాంతంలో నివాసం ఉంటోంది.

నిందితుడు రవిపై స్థానిక కవిరాజ్‌నగర్‌కు చెందిన జి.రమేష్ కుమార్ దాఖలు చేసిన మరో కేసులో కూడా కింది కోర్టు ఇచ్చిన తీర్పును ధ్రువపరిచిన న్యాయమూర్తి లక్ష్మణ్ 6 నెలల జైలు శిక్షను ఖరారు చేశారు. పోలీసు విధులు చేస్తూనే రవి చిట్టీల వ్యాపారం నిర్వహించేవాడని ఫిర్యాదీలు పేర్కొన్నారు.

అటవీ క్షేత్రాధికారి, సిబ్బందిపై కేసు నమోదు

ఇల్లెందు, న్యూస్‌టుడే: ఇల్లెందు అటవీ క్షేత్రాధికారి, 20 మంది సిబ్బందిపై స్థానిక పోలీసుస్టేషన్లో కేసు నమోదైంది. రాఘబోయినగూడెం పంచాయతీ బోడియాతండా సమీపంలోని అటవీ హక్కుల పత్రాలు మంజూరు చేసిన భూములను దున్నకుండా స్థానిక అటవీ శాఖాధికారులు, సిబ్బంది అడ్డుకున్నారు. అడ్డుకోవడంతోపాటు ఆయా భూముల రైతులను చితకబాదారు. రైతులు పంటలు వేసుకోకుండా అటవీ శాఖాధికారులు హరితహారం పేర మొక్కలు నాటారు. దీంతో సంబంధిత రైతులు గొగ్గెల రామకృష్ణ, పూనెం ప్రసాద్, కున్సోత్ కౌసల్య, జగ్గమ్మ, మూడ్ భద్రమ్మ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి స్టేటస్ కో ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సైతం ఉల్లంఘించిన కారణంగా అటవీ క్షేత్రాధికారి కర్ణావత్ వెంకన్న, బీట్ అధికారి భాగ్య, సీత, మరో 20 మంది సిబ్బందిపై పోలీసు కేసు నమోదు చేయాలని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇల్లెందు పోలీసులు 26న అటవీ క్షేత్రాధికారి వెంకన్న, భాగ్య, సీత, మరో 20 మంది సిబ్బందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహితపై అత్యాచారయత్నం

కామేపల్లి, న్యూస్‌టుడే: వివాహితపై అత్యాచార యత్నానికి పాల్పడిన విషయమై సోమవారం కామేపల్లి ఠాణాలో కేసు నమోదైంది. ఎస్సై రంజిత్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం జాస్తిపల్లికి చెందిన ఓ వివాహిత(23) ఇంటివద్ద ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఎన్.సురేశ్ అనే యువకుడు ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. ఈ విషయమై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు చిన్నారి మృత్యువాత



మృతి చెందిన చిన్నారి మల్లయ్య

పినపాక(కరకగూడెం), న్యూస్‌టుడే: కన్నవారి నిర్లక్ష్యం వలన ఓ చిన్నారి చలిమంటలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. కరకగూడెం వైద్యసిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. కరకగూడెం మండలంలోని ఆదివాసీ వలస గ్రామమైన నీలాద్రిపేటకు చెందిన సోడే ఇడమయ్య, ఇడమమ్మ దంపతుల కుమారుడు సోడే మల్లయ్య(8 నెలలు) ఆదివారం రాత్రి చలి కాగేందుకు వేసిన మంటలో పడి తీవ్రంగా గాయపడి సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన పండుగలో పగలంతా ఉత్సాహంగా గడిపిన తల్లిదండ్రులు, చిన్నారి నిద్రలోకి జారుకున్నారు. చుట్టూ అటవీ ప్రాంతం కావడంతో చలి, దోమల నుంచి రక్షణ కోసం నిద్రిస్తున్న మంచం పక్కన మంట వేశారు. రాత్రి సమయంలో పక్కకు జరిగిన చిన్నారి ఒక్కసారిగా మంటలో పడిపోయాడు. చిన్నారి అరుపులకు మేల్కొన్న తల్లిదండ్రులు గమనించి చూసేసరికి రెండు కాళ్లు పూర్తిగా కాలిపోయాయి. రాత్రి సమయం కావడంతో గ్రామంలో పసరు వైద్యం చేయించిన వారు ఉదయం సైతం ఆసుపత్రికి తీసుకువెళ్లలేదు. ఉదయం ఇబ్బంది పడుతున్న చిన్నారికి పసరు తాగించారు. ఈ నేపథ్యంలో గ్రామానికి వైద్యపరీక్షల నిమిత్తం వెళ్లిన కరకగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ఏఎన్ఎం చిన్నారిని పరిశీలించి త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అయినప్పటికీ స్పందించని తల్లిదండ్రులు సాయంత్రం 6 గంటలకు ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే చిన్నారి మృతి చెందాడు.

నల్లబెల్లం లారీ పట్టివేత

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: సారా తయారీకి అక్రమంగా నల్ల బెల్లం రవాణా చేస్తున్న మినీ లారీని ఆబ్కారీ అధికారులు పట్టుకున్నారు. ఆబ్కారీ అధికారుల కథనం ప్రకారం.. తూర్పు గోదావరి జిల్లా ఎర్రవరం నుంచి బెల్లం లోడుతో సరిహద్దు మండలం వేలేరుపాడులోని మేడేపల్లికి తరలిస్తున్న బెల్లం లోడు లారీని ఆబ్కారీ అధికారులు అశ్వారావుపేట మండలం బచ్చువారిగూడెం వద్ద పట్టుకున్నారు. బెల్లం లోడు లారీకి ఏవిధమైన అనుమతి పత్రాలు లేకపోవటంతో లారీతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ లారీలో 2వేల కేజీల బెల్లం, 100 కేజీల ఆలం ఉన్నట్లు గుర్తించారు. లారీలో ఉన్న ముగ్గురు వ్యక్తులలో తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడికి చెందిన పాముల నర్సారావు, తిప్పన సుబ్రహ్మణ్యంను అరెస్టు చేశారు. మరొకరు రేజర్ల బుచ్చిరెడ్డి పరారయ్యారు. అరెస్టు చేసిన నిందితులను సత్తుపల్లి కోర్టుకు రిమాండుకు తరలించారు. దాడిలో ఆబ్కారీ సీఐ ఎం.ఇందుమతి ఆధ్వర్యంలో ఎస్సైలు పి.వెంకటేశ్వరరావు, ఖాదర్‌బాబా, సిబ్బంది తులిస్యా, నాగలక్ష్మి పాల్గొన్నారు.



పట్టుబడ్డ బెల్లం లారీతో ఆబ్కారీ సీఐ, ఎస్సైలు, సిబ్బంది

ఖాతా నుంచి
రూ.లక్ష మాయంపై ఫిర్యాదు

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరానికి చెందిన యువకుని ఖాతా నుంచి రూ.లక్ష మాయం అయిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఖమ్మం రెండో పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. బుర్హాన్‌పురం ప్రాంతానికి చెందిన చిన్ని నవీన్‌కుమార్ ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వెళ్తూ డీఆర్‌డీఏ సమీపంలోని ఏటీఎం నుంచి నగదు డ్రా చేసేందుకు ప్రయత్నించాడు. నగదు రాకపోవడంతో కూరగాయల మార్కెట్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం నుంచి రూ.5 వేల నగదు డ్రా చేశాడు. అదే రోజు రాత్రి 11.56 గంటల సమయంలో తన డెబిట్ కార్డు వివరాలతో 16 సార్లు లావాదేవీలు నిర్వహించి రూ.లక్ష డ్రా చేశారని.. తన ఖాతాను ఎవరో హ్యాక్ చేశారని నవీన్ కుమార్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

విషజ్వరంతో మహిళ మృతి

చింతకాని, న్యూస్‌టుడే: చింతకాని మండలాన్ని గజగజలాడిస్తున్న విషజ్వరాలు సోమవారం ఒక ప్రాణాన్ని తీసుకున్నాయి. 10 రోజులుగా జ్వరంతో బాధపడుతున్న నాగులవంచకు చెందిన బిళ్లకంటి చిలకమ్మ(45) చికిత్స పొందుతూ చనిపోయింది. పది రోజుల కిందట జ్వరాన పడిన చిలకమ్మకు స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య శిబిరంలో చికిత్స చేయించుకుంది. అక్కడ నుంచి ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించుకుంది. పరిస్థితి విషమించడంతో ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ సోమవారం చనిపోయింది. జ్వరంతో మరణం గ్రామంలో నమోదు కావటంతో గ్రామంలో జనం ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే గ్రామంలో పెద్ద సంఖ్యలో జ్వరాల బారిన పడ్డారు. 70 మంది వరకు డెంగీ ఉన్నట్లు నిర్ధారణ చేశారు. స్థానిక వైద్య శిబిరంతో పాటు ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులలో అనేక మంది చికిత్స పొందుతున్నారు.



చిలకమ్మ

దాడిలో గాయపడిన వ్యక్తి మృతి
అత్తింటికి చెందిన ఐదుగురిపై హత్య కేసు నమోదు

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: అత్తింటికి చెందిన వారి దాడిలో తీవ్రంగా గాయపడిన కొత్త అశోక్‌రెడ్డి(29) అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఖమ్మం నగరం అగ్రహారంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఖానాపురంహవేలి పోలీసు స్టేషన్‌లో ఐదుగురిపై హత్య కేసు నమోదు అయ్యింది. సీఐ నాగేంద్రాచారి కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన కొత్తా అశోక్‌రెడ్డి ఖమ్మం అగ్రహారానికి చెందిన గువ్వల అంజలిని కులాంతర వివాహం చేసుకున్నారు. గత రెండేళ్లుగా ఆయన ఇక్కడే నివాసం ఉంటున్నారు. ఇల్లు మరమ్మతు చేయించుకునేందుకు అతని వద్ద ఉన్న రూ.30 వేల నగదును ఇవ్వాలని అత్త రుక్మిణమ్మ అడగడంతో అశోక్‌రెడ్డి అందుకు నిరాకరించారు. ఈ విషయమై అంజలితోనూ ఘర్షణపడ్డాడు. దీంతో ఆగ్రహించిన అత్త రుక్మిణమ్మ, మామ రాఘవులు, బావమరుదులు తిరుపతయ్య, నాగరాజు, లాజరు కలిసి ఈనెల 22న అశోక్‌రెడ్డిని దాడిచేసి కొట్టారు. తలకు తీవ్రంగా గాయాలైన అతణ్ని బంధువులు హైదరాబాదులో గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం అశోక్‌రెడ్డి మృతిచెందాడు. అతనికి రెండేళ్ల కుమారుడు ఉండగా భార్య అంజలి గర్భిణి. మృతుని సోదరుడు బద్దం వంశీచంద్‌రెడ్డి ఫిర్యాదు మేరకు అత్తమామలు, బావమరుదులు ఐదుగురిపై హత్య కేసు నమదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వివరించారు.



చీకటి జాడల్లోంచి చైతన్య పథంలోకి..

మరుగుదొడ్ల నిర్మాణంపై పెరిగిన చైతన్యం

ఉభయ జిల్లాల్లో చురుగ్గా నిర్మాణాలు

ఖమ్మం సారథినగర్, న్యూస్‌టుడే

బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలు.. ఈ లక్ష్యం కోసం ఉభయ జిల్లాల అధికార యంత్రాంగం గట్టిగా కృషిచేస్తోంది. వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం దిశగా అధికారులను సమాయత్తం చేయడంతో పాటు, ఏకంగా ఆలోచించే ప్రజా చైతన్యానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ఖర్చు కూడా చేస్తున్నాయి. 'బహిర్భూమికి వెళ్లలంటే తెల్లవారక ముందే వెళ్లాలి. లేదంటే చీకటి పడే వరకు వేచి ఉండాలి. ఆడ పడుచులు ఎంతగా అవస్థలు పడుతున్నారో గ్రహించండి.. ఆరుబయట కాలకృత్యాలకు టాటా చెప్పండి' అంటూ తెలిపే ప్రచారం జరుగుతోంది. 'బాత్‌రూమ్ తలుపులు వేయండి' అంటూ ప్రస్తుతం జోరుగా సాగుతున్న ప్రచారం ప్రజల్లో ఓ ఆసక్తికర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఉభయ జిల్లాల్లో 'స్వచ్ఛత వైపు అడుగులు' ఎలా పడుతున్నాయో పరిశీలిస్తే..

1970వ దశకంలో..

ఖమ్మం జిల్లాల్లోని పట్టణాలు గ్రామాల్లో జనాభాలో 70 శాతం మంది కాలకృత్యాలను తీర్చుకునేందుకు ఆరు బయటకు వెళ్లేవారు. ఆరుబయట మల మూత్ర విసర్జన వల్ల అనారోగ్యాలు వస్తాయనే విషయం తెలిసినప్పటికీ.. కనీసం కిలోమీటరు దూరం వెళ్లే అలవాటు ఉన్నందున నాటి పరిస్థితులు ఆరోగ్యాలపై పెద్దగా ప్రభావం చూపలేదు. నాటి రోజుల్లో వ్యాధులకంటే కాలకృత్యాలకని వెళ్లిన వారిలో చాలా మంది విష పురుగులు, జంతువుల వల్ల ప్రమాదాలు ఎదుర్కొన్నారు. బహిర్భూమికి వెళ్లిన వారు పాము, తేలు కాట్లకు గురైన సంఘటనలు బాగా చోటుచేసుకున్నాయి. జిల్లాలో అప్పట్లో ఏటా జరిగిన మరణాల్లో 50 శాతం పాము కాటు వల్ల సంభవించినవే కావడంగ గమనార్హం. చీకటి పడ్డాక దూర ప్రాంతాలకు బహిర్భూమికని వెళ్లి జంతువుల దాడిలో చిక్కుకునన వారూ ఉన్నారు. అటవీ ప్రాంతమే అధికంగా ఉండే జిల్లా విస్తీర్ణంలో ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి మరణాలు అధికంగా కొనసాగాయి. నాటి ఖమ్మం పట్టణంలోనూ లకారం చెర్వు పరిసరాలు, బుర్హాన్‌పురం గుట్టలు, గుట్టల బజారులో ఒక ప్రాంతమైన పిల్లిగుట్టల ప్రదేశాలు బహిర్భూమికి వెళ్లే స్థలాలుగా ఉన్నాయి. ఖిల్లా, నర్సింహస్వామి గుట్టలపై చిరుత పులుల సంచారం కొనసాగింది. బహిర్భూమికి వెళ్లిన అనేక మందిపై చిరుత పులి దాడి చేసిన ఉదాహరణలు నాటి ఖమ్మంలో ఉన్నాయి.

1980 తర్వాత..

1980 నుంచి 1990 వరకు ఆరుబయట కాల కృత్యాల అంశంపై చర్చలు మొదలయ్యాయి. ఆరు బయట ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయడం ద్వారా రోగాలు వ్యాప్తి చెందుతున్నాయనే చర్చ జిల్లా స్థాయిలోనే జరిగింది. నాటి పురపాలకాల్లో మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు ప్రత్యేక విభాగం కొనసాగింది. నిర్మించుకున్న ఇంటికి మూలన ఒక దొడ్డిని నిర్మించే వారు. రోజుకోసారి పారిశుద్ధ్య సిబ్బంది వచ్చి శుభ్రం చేసే విధానం ఉండేది. పాకివాళ్లుగా పిలిచే కొందరు సిబ్బంది ఈ శుభ్రతాపనులు చేపట్టే వారు. వారికి మున్సిపాలిటీల నుంచి నెలవారీ వేతనంతోపాటు ఒక్కో ఇంటి నుంచి నెలకు రూ.5 రూపాయలు ఇచ్చే విధానం కొనసాగింది. ఏ రోజైనా శుభ్రం చేసే వారు రాకుంటే ఆ కుంటుంబం పడే అవస్థలు వర్ణనాతీతంగా ఉండేవి. పాకీ పనులు చేయడం, చేయించడం నేరమనే చట్టం కూడా వచ్చింది. దీంతో పాకీ పనులు చేసేవారికి ఇతర ఆదాయ మార్గాలు చూపారు. తర్వాత సెప్టిక్ ట్యాంక్ విధానం అమల్లోకి వచ్చింది.



1990 తర్వాత..

ఆరుబయట కాలకృత్యాలనేవి ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయనే ప్రచారంతో ప్రజల్లో చైతన్యం కాస్త పెరిగింది. ప్రభుత్వాల తరపున అవగాహన కార్యక్రమాలు కూడా విస్తృతమయ్యాయి. జిల్లాలో నాడు నిర్మించిన ప్రతి ఇంటిలో సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం తప్పనిసరిగా మారింది. మున్సిపాలిటీలతో పాటు పంచాయతీలు చొరవ చూపడంతో సెప్టిక్ ట్యాంకుల నిర్మాణాలకు.. తద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు ప్రజలు మొగ్గు చూపారు. బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయరాదంటూ గోడ రాతలు వెలిశాయి. మనిషితో పాకి పనులు చేయించడం నిషేధం అనే చట్టం అమల్లోకి వచ్చాక నాటి ఖమ్మం, కొత్తగూడెం పట్టణాల్లో మున్సిపాలిటీ యంత్రాంగం ఆకస్మిక దాడులు చేపట్టింది. పాకీ పనులు చేస్తున్నట్టు పట్టుబడిన వారికి, వారిని ప్రేరేపించిన వారికి జరిమానాలు విధించింది.

లక్ష్యం.. 2019

అక్టోబరు 2, 2019న మహాత్మాగాంధీ 150 జయంతి కానుకగా స్వచ్ఛమైన పరిస్థితులున్న సమాజంగా మారాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా విధించింది. ఇందుకు తగ్గట్టుగానే నిధులనూ అందిస్తోంది. ఇందులో భాగంగానే ఉభయ జిల్లాలో 68,000 మరుగుదొడ్లు నిర్మించేందుకు యుద్ధప్రాతిపదికన కొద్ది నెలలుగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 12 వేలు మంజూరు చేయిస్తున్నారు. ఖమ్మం నగరంలో 13 వేల కుటుంబాలు మరుగుదొడ్లు లేవని కార్పొరేషన్ అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నాయి. వీటిలో 6500 దరఖాస్తులను పరిశీలనలోకి తీసుకోగా.. 4500 ఇళ్లల్లో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఉభయ జిల్లాల్లోని అన్ని పురపాలకాల్లో ఇప్పటికే 27 వేల మరుగుదొడ్లు నిర్మాణంలో ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేయూతతో పాటు ప్రజా చైతన్యమే 'స్వచ్ఛత దిశగా' అడుగులు పడేలా చేస్తుందని చెప్పవచ్చు.

2000లో... పెను ప్రభావం..

1970కి పూర్వం నుంచి 2000 సంవత్సరం వరకు జిల్లాలో కొనసాగిన అపరిశుభ్ర పరిస్థితులు పరిణామాలకు నాటి ప్రజలు మూల్యం చెల్లించుకున్నారు. అంటువ్యాధులు జిల్లాపై అనేక మార్లు దాడులు చేశాయి. 1979లో జిల్లాలో ప్రబలిన కలరా వ్యాధికి 314 మంది ప్రాణాలు విడిచారు. 2000 సంవత్సరం వరకు ఏజెన్సీలో అంటు వ్యాధులు ప్రబలి ఏటా 1,100 మంది వరకు ప్రాణాలు విడిచారు. 1999లో జరిగిన ప్రభుత్వ పరిశీలనలో బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన పరిస్థితులే ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని, వీటి పట్ల అవగాహన కార్యక్రమాలు పెరగాలని తేలింది. మేధావుల కసరత్తు అనంతరం నిర్మల్ భారత్ అభియాన్ పథకాన్ని 1999లో అప్పటి కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. 2014 వరకు లక్ష్యంగా పెట్టుకొని ఆరుబయట మల మూత్ర విసర్జన పరిస్థితులను రూపుమాపాలని లక్ష్యంగా పెట్టుకొంది. కానీ జిల్లాలో నాడు ఈ పథకం అమలు విషయంలో రాజకీయ జోక్యం పెరిగాయనే విమర్శలు వచ్చాయి. మరుగుదొడ్లు నిర్మించకుండానే నిధులు కాజేశారంటూ అనేక సంఘటనలు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మోదీ ప్రభుత్వం అమలులోకి వచ్చాక 'స్వచ్ఛ భారత్' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా చైతన్యాన్ని పెంపొందించడంలో కేంద్రం సఫలీకృతమైందనే చెప్పాలి. ఇదే సమయంలో కొత్తగా మరో లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధన దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. 2019 నాటికి అన్ని గ్రామాలు, పట్టణాలను బహిరంగ మల విసర్జన రహితంగా తీర్చిదిద్దడమే దీని ఉద్దేశం. ఈ లక్ష్యం వైపు ఖమ్మం, భద్రాద్రి జిల్లాలు కూడా ఆశాజనకమైన ప్రగతిని కనబరుస్తున్నాయి.

ఊర'కుండీ' ఏం చేస్తాయని..



ప్లాస్టిక్ డబ్బాల్లో చక్కగా ఎదుగుతున్న మొక్కలు

ఓ ఆలోచన మెరిసింది.. ఆ ఇంటి ఆవరణలో పచ్చదనం విరిసింది. వంటింట్లో వాడేసిన ప్లాస్టిక్ నూనె డబ్బాలను ఎక్కడో పడేస్తుంటాం. లేదంటే ఉల్లిగడ్డలకి తూకానికి వేస్తాం. కాని జూలూరుపాడుకు చెందిన విశ్రాంత మాస్టారు సున్నం కృష్ణమాచారి సతీమణి సున్నం సత్యవతి మాత్రం తనకు వచ్చిన ఓ మంచి ఆలోచనను అమలు చేసి ఔరా అనిపించుకున్నారు. ఖాళీ డబ్బాలను పై బాగంలో కొంత మేర కోసి వాటిలో మట్టిని నింపారు. ఆ డబ్బాలను ఓ వరుస క్రమంలో ఉంచి రకరకాల మొక్కలు నాటారు. ఆ డబ్బాల్లో మొక్కలు చక్కగా ఎదుగుతున్నాయి. చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పైగా ఈ డబ్బా కుండీలను చేతితో పట్టుకొని ఒకచోట నుంచి మరోచోటుకు తరలించేందుకు ఎంతో అనువుగా ఉంటాయని సత్యవతి చెబుతున్నారు. ఆమె ఆలోచనకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.

- జూలూరుపాడు, న్యూస్‌టుడే



ఎదిగే మొక్కలను పరిశీలిస్తున్న సత్యవతి



ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

1 అడుగు ముందుకు.. 2 అడుగులు వెనక్కు

ఆట

ఇదీ.. జాతీయ స్థాయిలో జిల్లా క్రీడారంగ ప్రయాణం

నేడు జాతీయ క్రీడా దినోత్సవం

జాతీయ క్రీడా దినోత్సవం వచ్చేసింది. జాతీయ క్రీడ హాకీలో అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ఠను ఆకాశానికి ఎత్తిన ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా ఆయన పుట్టిన రోజును 'జాతీయ క్రీడా దినోత్సవం'గా నిర్వహిస్తున్నాం. జిల్లాలోనూ ప్రతీ ఏటా జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా స్టేడియంలో శిక్షకులు అందుబాటులో ఉన్న నాలుగు క్రీడాంశాల్లో పాఠశాల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించే విధానాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రీడా ప్రగతిని ఓ సారి నెమరవేసుకుంటే.. కొన్ని క్రీడాంశాల్లో ఫలితాలున్నా ఆ ఫలితాలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా ప్రమాణాల ముందు తేలిపోతున్నాయి. విశ్వవిద్యాలయ క్రీడల్లో క్రీడా ప్రమాణాలు గణనీయంగా దిగజారాయి. కొన్ని అంశాల్లో క్రీడాకారులు పాల్గొనడమే గగనంగా మారింది. ఇలాంటి క్రీడల్లో పాల్గొని విజయపరంపర అంటున్న సందర్భాలు తాత్కాలిక ఆనందాన్నిచ్చినా క్రీడాకారుల ఎదుగుదల పక్కదోవ పడుతుందనే విమర్శలున్నాయి. క్రీడా శిక్షణ రంగంలో ఆరేళ్లుగా తాత్కాలిక ప్రాతిపదికన శిక్షకులను నియమించే పద్ధతి కొనసాగుతోంది. ఈ పద్ధతి వచ్చాక శిక్షణ వ్యవస్థలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. చాలీచాలని జీతాలు, ఉద్యోగ భద్రత లేని పరిస్థితులుండడంతో శిక్షకుడిగా వచ్చేందుకు కనీస అర్హత అయిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్(ఎన్ఐఎస్) కోర్సు చదివేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. కేవలం కొద్దిపాటి క్రీడా అవగాహన కోసం అందుబాటులో ఉన్న ఆరు వారాల ఎన్ఐఎస్ సర్టిఫికెట్ కోర్సులు చేసిన వారూ శిక్షకులమంటూ బయలుదేరడంతో ప్రమాణాలు అడుగంటుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు శిక్షకులు రంగంలోకి దిగారు. వీరు చెప్పే శిక్షణ రేట్లు చూసి మధ్య, పేద కుటుంబాలకు చెందిన క్రీడాకారులు పారిపోతున్నారు.

పెరుగుతున్న క్రీడాంశాలు.. పెరగని పతకాలు

క్రీడాంశాల జాబితా ఒలింపిక్ క్రీడల జాబితాకు అనుగుణంగా ఉండాలి. ఇలా లెక్కిస్తే 29 క్రీడాంశాలు అధికార క్రీడల జాబితాలో ఉన్నాయి. ఇలాంటి నియమావళిని పరిశీలించి నియంత్రించే వ్యవస్థ లేదు. దీంతో క్రీడా జాబితా ఒక్కో విభాగంలో ఒక్కో సంఖ్యలో ఉంది. పాఠశాల క్రీడల జాబితాలో 49, విశ్వవిద్యాలయ క్రీడల జాబితాలో 38, యువజన క్రీడల శాఖ ఆర్థికసాయం కల్పించే క్రీడా జాబితాలో కేటగిరి 'ఏ' విభాగంలో 13, 'బి'లో 26, 'సి'లో 20 క్రీడాంశాలున్నాయి. విదేశాల్లో సరదాగా ఆడుకునే క్రీడలు, గర్భిణుల కోసం రూపొందించిన క్రీడలకు కూడా కొందరు సమాఖ్యలు, సంఘాలు ఏర్పాటుచేసి నాయకుల చొరవతో అధికారిక క్రీడల జాబితాలోకి క్రీడాంశాలను జొప్పించారు. ఇలాంటి పరిణామాలు జిల్లాలోనూ ఉన్నాయి. క్రీడల జాబితా, నిర్వహణ తీరును సవాలు చేస్తూ కొందరు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సందర్భంగా.. 'పిల్లలు సరదాగా ఆడుకునే వీడియో గేమ్‌లకు కూడా అధికార క్రీడా హోదా కల్పించేలా ఉన్నారంటూ' న్యాయస్థానం ఘాటుగా స్పందించడం ఇక్కడ ప్రస్తావనార్హం.

దీర్ఘకాలిక శిక్షణలు ఉంటేనే సార్థకత

క్రీడాకారులుగా ఎదిగేందుకు పతకాలు సాధించేందుకు దీర్ఘకాలిక శిక్షణలు అవసరమవుతున్నాయి. ఇలాంటి శిక్షణల అవసరాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్(ఎస్‌టీసీ), రాష్ట్ర ప్రభుత్వం స్కాట్స్ అకాడమీ(స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ క్రీడా అకాడమీ) పేరుతో దీర్ఘకాలిక శిక్షణలను ఉచితంగా అందించే వ్యవస్థలున్నాయి. ఆరేళ్ల క్రితం ఖమ్మం స్టేడియంలో కేంద్ర క్రీడాప్రాధికార సంస్థ విలువిద్య, ఫుట్‌బాల్, తైక్వాండో శిక్షకులను నియమించింది. విలువిద్య, ఫుట్‌బాల్ అంశాలకు దీర్ఘకాలిక శిక్షణా వ్యవస్థలు ఏర్పాటుచేసింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఫుట్‌బాల్ అకాడమీలను ఏర్పాటు చేసింది. క్రీడాప్రాధికార సంస్థలో నెలకొన్న శిక్షకుల కొరత, స్థానికంగా ఉన్న అసౌకర్యాలు.. వెరసి అన్ని క్రీడా అకాడమీలు ఒక్కోటిగా జిల్లాను వీడాయి. అథ్లెటిక్స్ అకాడమీ ఫలితాల బాటలో ఉంటూ దశాబ్దకాలంగా మనుగడలో ఉంది.

బ్యాడ్మింటన్‌లో రుత్విక జాతీయ స్థాయి ప్రతిభ



బ్యాడ్మింటన్‌లో మహిళల విభాగంలోనే అత్యుత్తమ ఫలితాలు ఉన్నాయి. జిల్లాకు చెందిన దీపి ప్రియదర్శిని, దీప్తిశాలిని, సుశ్వేత, అల్వియా సనైలా ఒక స్థాయి వరకు రాణించారు. వీరిలో కొందరు స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాలు పొందారు. ఖమ్మంలోనే శిక్షణలు ప్రారంభించి ఒక స్థాయికి వచ్చాక గోపీచంద్ అకాడమీలో శిక్షణ పొందుతున్న రుత్వికా శివాని జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు.

ఆదర్శం కావాలి..

జిల్లా క్రీడా రంగానికి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడాశాఖ కొనసాగిస్తున్న శిక్షణలు జిల్లా క్రీడా రంగానికి ఆదర్శం కావాలి. ఇక్కడ అథ్లెటిక్స్, వాలీబాల్, జిమ్నాస్టిక్స్, బాస్కెట్‌బాల్(తాత్కాలిక నియామకం) అంశాలకు మాత్రమే శిక్షకులు ఉన్నారు. జిల్లా క్రీడా శాఖ చేపట్టే క్రీడా సంబరాలన్నీ ఈ నాలుగు క్రీడాంశాల చుట్టే తిరుగుతున్నాయి. ఇక్కడి పరిస్థితులను చక్కదిద్ది జాతీయ, అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలను అంచనా వేస్తూ శిక్షణలు కొనసాగే వ్యవస్థ ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



పరుగు పందేల్లో పతకాల వీరుడు..

అన్ని అకాడమీలు ఎదుర్కొన్న అవస్థలే జిల్లాలో అథ్లెటిక్స్ అకాడమీ కూడా ఎదుర్కొంది. అయినా ప్రత్యామ్నాయ సదుపాయాలను వెతుక్కుంటూ పతకాల వేట కొనసాగించిన ఫలితంగా దేశంలోనే అత్యుత్తమ క్రీడాకారులను కనబర్చడం విశేషం. ముగ్గురు అంతర్జాతీయ క్రీడాకారులు ఈ అకాడమీ నుంచి ఎదిగి వచ్చారు. వీరిలో తాజాగా **సుధాకర్** అంతర్జాతీయ పోటీల స్థాయికి చేరాడు. మరో ఎనిమిది మంది ఇదే తరహాలో సాధనలో ఉన్నారు.



	ఖమ్మం జిల్లాలో..	భద్రాద్రి కొత్తగూడెం
ఉన్నత పాఠశాలలు	223	145
విద్యార్థులు	21,079	13,512



నజరానాలు సరే.. నైపుణ్యాలెక్కడ

పాఠశాల స్థాయిలో కానరాని క్రీడా ప్రోత్సాహం

కొణిజర్ల, న్యూస్‌టుడే

విశ్వ క్రీడా వేదికపై విజయపతాకం ఎగురవేసే క్రీడాకారులకు రూ.కోట్లు నజరానా ప్రకటించి ప్రోత్సహించడం సరే.. అదే సమయంలో కిందిస్థాయిలో క్రీడా నైపుణ్యాల అభివృద్ధిపై ప్రభుత్వాలు దృష్టిపెడితే మరెన్నో క్రీడారత్నాలను వెలికితీయవచ్చు. వ్యాయామ విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామని పాలకుల చెప్పే మాటలు ప్రకటనలకే పరిమితమవుతుండటంతో.. పాఠశాల స్థాయిలో నైపుణ్యాల మెరుగు కనుమరుగవుతున్నాయి. అందుకే స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాల సమయంలో తప్ప.. మిగతా సమయంలో విద్యార్థులకు ఆటలు కరవవుతున్నాయి. నైపుణ్యాల మెరుగుకు పాలకులు కృషిచేస్తే జాతీయ క్రీడా దినోత్సవానికి సార్థకత లభిస్తుంది.


మండల, జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడలకు వెళ్లిన క్రీడాకారులను వేళ్ల మీద లెక్కించవచ్చు. దీనికి ప్రధాన కారణం పాఠశాల స్థాయిలో ప్రభుత్వం ఎటువంటి 'క్రీడానిధి'ని ఏర్పాటుచేయకపోవడమే. క్రీడా సామగ్రి కొనుగోలు చేయాలంటే పాఠశాలకు అందించే ఆర్ఎంఎస్ఏ నిధుల నుంచి కొంతమొత్తమే కేటాయిస్తున్నారు. అంతకుమించి ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులు లేకపోవడంతో క్రీడలు తూతూమాత్రంగా కొనసాగుతున్నాయి. పాఠశాల క్రీడలను సైతం ప్రతి ఏడాది నామమాత్రంగా పూర్తిచేస్తున్నారు. విద్యార్థి నుంచి క్రీడారుసుం కింద రూ.10 వసూలు చేస్తున్నారు. ఇందులో రూ.7 పాఠశాల క్రీడలకు కేటాయించి.. మిగతా రూ.3లో రూ.1 మండల క్రీడలకు, మరొక రూ.1 జోనల్ క్రీడలకు, ఇంకొక రూ.1 రాష్ట్ర క్రీడలకు వినియోగించాలి. బడుల్లో విద్యార్థుల నుంచి నగదు వసూలు చేయడం ఇబ్బందికరంగా మారింది. ఈ పరిస్థితి వల్ల మండల క్రీడలకు రూ.వెయ్యి, జోనల్ క్రీడలకు రూ.2 వేలు మాత్రమే కేటాయిస్తున్నారు.

మైదానాలేవీ..

అవిభాజ్య జిల్లాలో 368 ఉన్నత పాఠశాలలుండగా 34,591 మంది విద్యార్థులు ఉన్నారు. 215 పాఠశాలలకు సరైన ఆటస్థలాల్లేవు. ప్రాథమికోన్నత పాఠశాలలకు సైతం వ్యాయామ ఉపాధ్యాయులు కేటాయించాలని కొన్నేళ్లుగా ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నా పట్టింపు లేదు. మరోవైపు ఉన్నత పాఠశాలల్లో ఒక్కొక్క చోట 350 మంది 500 మంది విద్యార్థులు ఉన్నారు. ఇటువంటి చోట్ల ఒక పీడీ, ఒక పీఈటీ పోస్టు తప్పనిసరిగా ఉండాల్సి ఉంది. కానీ ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో విద్యార్థులు క్రీడల్లో రాణించలేక వెనకబడుతున్నారు. పాఠశాలల్లో క్రీడాసామగ్రి లేకపోవడంతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మాత్రమే ఎక్కువగా ఆడిస్తున్నారు. క్రీడా సామగ్రితో సంబంధం ఉన్న ఆటలు మాత్రం ఎక్కడ ఆడటం లేదు. ఈ పరిస్థితి వల్ల ఇంత వరకు పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఆటల్లో రాణించినవారు లేరంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం క్రీడలకు నిధులు కేటాయించి విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా సమగ్ర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కలగా వ్యాయామ విద్య

పాఠశాలల్లో వ్యాయామ విద్య కలగానే మిగులుతోంది. ఖమ్మం జిల్లాలో 223 ఉన్నత పాఠశాలలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 145 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 67 ఉన్నత పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు లేదు. మరో 11 పాఠశాలల్లో కొందరు తాత్కాలిక పద్ధతిన పనిచేస్తున్నారు. మిగిలిన చోట్ల కూడా వ్యాయామ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయడమే తప్ప.. కొత్తగా నియామకాల్లేవు. ఆటలను ఆడించాలంటే సామగ్రి కూడా లేకపోవడంతో ప్రతిరోజూ సాధన చేయడంపై విద్యార్థులు అనాసక్తిని కనబర్చుతున్నారు. ఖమ్మం జిల్లాలోనే అధికంగా 56 వరకు ఖాళీలు ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



బాలల క్రీడా నైపుణ్యాలు వెలికితీయడంలో నిర్లక్ష్యమేల?



మహిళల ఫిర్యాదుకు కొత్త హెల్ప్‌లైన్ 181

సంక్షేమ పథకాలపై సైతం అవగాహన

సంక్షోభంలో.. సంక్షేమానికి..

మీ కోసం

కొత్తగూడెం సంక్షేమవిభాగం, న్యూస్‌టుడే

నిత్యం మహిళలు ఎక్కడో ఓ దగ్గర వేదనకు గురవుతూ బయటకు చెప్పుకోలేని అవమానాలకు ఎదుర్కొంటూనే ఉన్నారు. పసిపిల్లల నుంచి మొదలు పెద్దవాళ్ల వరకు లైంగిక దాడులు వెలుగుచూస్తూనే ఉన్నాయి. వీటిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. మహిళలు నేరుగా చెప్పుకోలేని విషయాలను చెప్పుకునేందుకు, వారిపై దాడులు, లైంగిక వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకు మరో హెల్ప్‌లైన్ నెంబర్ 181 అందుబాటులోకి తెచ్చింది. మహిళల రక్షణకు ఇప్పటికే షీ బృందాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈవ్ టీజింగ్, గృహహింస, లైగింక వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేసేందుకు ఎక్కడికి వెళ్లాలి..? ఎవరిని సంప్రదించాలి? పోలీస్ ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చా? వెళ్తే ఎలా..? ఏమవుతుంది? అనే ప్రశ్నలతో సతమతమవుతున్న సంగతి వేరే చెప్పక్కర్లేదు. మహిళలు ఫిర్యాదు చేసేందుకు పోలీస్ ఠాణాకు వెళ్లక తప్పని పరిస్థితి. అయితే ఠాణాకు వెళ్లేందుకు చాలామంది మహిళలు భయపడి వెనుకంజ వేస్తున్నారు. ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారికి సలహాలు ఇవ్వడానికి, సాంత్వన చేకూర్చడానికి, రక్షణ కల్పించడానికి రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ 181 హెల్ప్‌లైన్ అందుబాటులోకి తెచ్చి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. మహిళల సమస్య ఏదైనా ఫోన్ ద్వారా ఫిర్యాదు స్వీకరించేందుకు రూపకల్పన చేసింది.

ఎలా పనిచేస్తుంది?

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ.. 181 ఫోన్‌కు వచ్చిన ఫిర్యాదులపై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి తక్షణ చర్యలు తీసుకోనుంది. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచనుంది.

ఎలాంటి సమస్యలపై?

మహిళలు తాము పనిచేసే చోట వేధింపులు, లైగింక వేధింపులు ఎదుర్కొన్నప్పుడు, గృహ హింస.. అంటే ఇంట్లో ఎవరి వల్లనైనా ఇబ్బందులు, శారీరక వేధింపులకు పాల్పడినప్పుడు, వరకట్నం కోసం వేధింపులు జరిగినప్పుడు, ఆడపిల్లల అమ్మకం, రవాణా నివారణకు సమాచారం ఇవ్వడానికి, వాటిని నివారించడానికి మహిళా హెల్ప్‌లైన్ 181 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

సమాచారం.. చైతన్యం.. సంరక్షణ..

ఈ హెల్ప్‌లైన్ కేవలం మహిళా సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణే పరిమితం కాదు.. మహిశల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపైనా అవగాహన కల్పిస్తుంది. హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదులన్నీ రికార్డు చేయడంతోపాటు వాటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించే వరకు నిరంతరంగా పర్యవేక్షిస్తుంది. అందుకోసం రాష్ట్ర కార్యాలయంలో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. హెల్ప్‌లైన్ నిరంతరం(24/7) పనిచేస్తుంది. సమస్యలకు సలహాలతో పాటు మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. అనుకోని సంఘటనలు జరిగితే మహిళలకు అత్యవసర విడిది ఏర్పాటు చేస్తుంది. మహిళల అక్రమ రవాణా, సమాచారాన్ని సేకరించి రక్షణ చర్యల్లో కీలక భూమిక పోషిస్తుంది.





పత్తిపంటను పరిశీలిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వ్యవసాయ క్షేత్రంలో ఎంపీ సందడి

నారాయణపురం(కల్లూరు), న్యూస్‌టుడే : రైతే దేశానికి వెన్నెముక అన్నారు పెద్దలు. ఈ దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయంపై చూపిస్తున్న ఆసక్తి ఆపార్టీలో వారిపైనా ప్రభావం చూపుతోంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ పంట పొలాలను తరచూ సందర్శించడం అలవాటుగా మార్చుకున్నారు. ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ స్వగ్రామం నారాయణపురంలో తన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం ఉదయం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్ మనిపించింది.

గుర్తింపు ఎన్నికలపై డైరెక్టర్(పా) సమీక్ష సమావేశం

కొత్తగూడెం రామవరం, న్యూస్‌టుడే: కార్మిక శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు అక్టోబరు 5న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సింగరేణి డైరెక్టర్(పా) జె.పవిత్రన్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం కోల్‌బెల్ట్‌లోని అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్(పా) పోలింగ్‌బూత్‌ల ఏర్పాటుతోపాటు సామగ్రిని సమకూర్చుకోవడం, రెవెన్యూ సిబ్బందితో సమన్వయం, ఓట్ల లెక్కింపు కేంద్రాల ఎంపిక వంటి అంశాలపై జీఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మూడు రీజియన్లకు ఎన్నికల సమన్వయ అధికారులను ప్రకటించారు. కొత్తగూడెం రీజియన్‌కు కేవీ.రమణమూర్తి(జీఎం కొత్తగూడెం ఏరియా), రామగుండం రీజియన్‌కు విజయపాల్ రెడ్డి(జీఎం ఆర్‌జీ1 ఏరియా), బెల్లంపల్లి రీజియన్‌కు ఎస్‌కె.సుభాని(సెలవు నుంచి వచ్చే వరకు జీఎం రాఘవులు ఎస్ఆర్‌పీఏరియా) ఎన్నికలను పర్యవేక్షించనున్నారు. ఎంపికైన అధికారులు స్థానిక రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సాయంతో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జీఎం పర్సనల్ ఆనందరావు, జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ మసూద్ ముజాహిద్, జీఎం సివిల్ రామభద్రిరాజు, జీఎం పర్సనల్ ఆఫీస్ ఆఫ్ డైరెక్టర్(పా) మురళీసాగర్, డీజీఎంలు అనిల్ కుమార్, కవితనాయుడు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి హేమాహేమీలు

కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో ఊపందుకున్న ఎన్నికల వేడి

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో ఉన్న ప్రధాన కార్మిక సంఘాలు వాటి మాతృ పార్టీలను ప్రచార రంగంలోకి దింపనున్నాయి. తమ అనుబంధ కార్మిక సంఘాలను గెలిపించుకోవడం ద్వారా 2019లో జరగనున్న ఎన్నికల్లో కార్మిక కుటుంబాల ఓట్లు పొందవచ్చనే ఉద్దేశంతో రాజకీయ పార్టీల నేతలు సింగరేణిపై దృష్టి సారించనున్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

ప్రతిసారీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రచారానికి రాజకీయ పార్టీలకు చెందిన రాష్ట్రస్థాయి నాయకులు సింగరేణి ఎన్నికల్లో ప్రచారం చేయడం అనవాయితీ, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐదు దఫాలు ఎన్నికలు జరగ్గా, ప్రత్యేక రాష్ట్రంలో ఇవే తొలి ఎన్నికలు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన గత ఎన్నికల ప్రచారానికి పీసీసీ అధ్యక్షుడు హోదాలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రచారం చేశారు. 2007లో ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ పార్టీ నేతగా గోలేటి నుంచి రోడ్‌షో నిర్వహించారు. అప్పట్లో హరీశ్‌రావు, పద్మాదేవేందర్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి గనులపై ప్రచారం చేసి వెళ్లారు. వామపక్షాలకు చెందిన రాష్ట్ర నేతలు, విప్లవ సంఘాల జాతీయ నాయకులు సింగరేణి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీఎంఎస్ తరపున నాటి భాజపా నాయకుడు విద్యాసాగర్‌రావు గత ఎన్నికల్లో ప్రచారం చేశారు. హెచ్ఎంఎస్ తరపున ఎస్.వేణుగోపాలచారి గనులపై విస్తృతంగా తిరిగి కార్మికుల్లో పట్టు సాధించడానికి ప్రయత్నించారు. గత ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ నినాదంతోపాటు, వారసత్వ ఉద్యోగాల హామీతో తెరాస అనుబంధ తెబొగకాసం మెజారిటీ కార్మికుల విశ్వాసాన్ని చూరగొంది. తెబొగకాసంకు జాతీయ వేతన కమిటీ సభ్యత్వం లేదనీ, హక్కుల సాధనకు అవకాశం లేదని ఎంత చెప్పినా కార్మికవర్గం పట్టించుకోలేదని జాతీయ సంఘాల నాయకులు ద్వారా సమావేశాల్లో పేర్కొంటున్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తమ హక్కులను పరిరక్షిస్తుందనీ, ప్రత్యేక తెలంగాణ సాధిస్తుందనే నమ్మకంతో కార్మికులు గెలించారు.

ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనున్న నాయకులు

ఈసారి ఎన్నికల్ని ప్రధాన సంఘాలన్నీ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుండంతో కోల్‌బెల్ట్‌లో రాష్ట్ర, జాతీయ నాయకులతో ప్రచారం చేయించడానికి ఉన్న అవకాశాలన్నింటిని వినియోగించుకొనున్నాయి. సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ(సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) గెలుపు కోసం రాష్ట్ర, జాతీయ నాయకులను రంగంలోకి ఇప్పటికే దింపనుంది. గత ఎన్నికల్లో నారాయణ, చాడా వెంకట్‌రెడ్డిలాంటి నేతలు ఆ సంఘం తరపున గనులపై ప్రచారం చేసి వెళ్లారు. కార్మికుల సంఖ్య అధికంగా ఉన్న శ్రీరాంపూర్, కొత్తగూడెం, మందమర్రి, గోదావరిఖని, భూపాలపల్లి, ఏరియాలపై కార్మిక సంఘాలు ప్రధానంగా దృష్టి సారించాయి. సీఐటీయూ, ఐఎఫ్‌టీయూలకు చెందిన రాష్ట్ర, జాతీయ నేతలు ఆ సంఘాల తరపున ప్రచారం చేసే అవకాశం ఉంది. బీఎంఎస్ తరపున భాజపాకు చెందిన రాష్ట్ర, జాతీయ నాయకులను రంగంలోకి దింపి ఓట్ల శాతం పెంచుకోవాలనే ఉదేశంతో ఉంది.



సింగరేణి కార్మికులు

తెబొగకాసం బాధ్యతంతా ఎంపీ కవితపైనే...

తెబొగకాసంకు గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్న నిజామాబాద్ ఎంపీ కవితపైనే ఎన్నికల ప్రచార భారం మోపే అవకాశం ఉంది. సింగరేణిలోని అన్ని ఏరియాల్లో కవిత ప్రచారం చేయడంతోపాటు, ఆయా జిల్లాల పరిధిలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో తెబొగకాసం ప్రచారం చేపట్టనుంది. వారసత్వ ఉద్యోగాల విషయంలో ఎదురుదెబ్బ తగిలిన నేపథ్యంలో, కార్మిక సమస్యలపై ప్రభుత్వం తప్ప, మిగతా సంఘాలు ఏమీ చేయలేవనే సందేశం కార్మికులకు ఇవ్వడం ద్వారా మరోసారి విజయం సాధించవచ్చనే ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తోంది. వారసత్వ ఉద్యోగాలైనా, ఇతర హక్కులైనా జాతీయ సంఘాలు సాధించడం సాధ్యం కాదని రాజకీయ నాయకులతో చెప్పించి, కార్మికులను మెప్పించే వ్యూహంతో ముందుకు సాగే అవకాశాలున్నాయి.

బీసీలకు సకాలంలో రుణాలు అందించాలని వినతి

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: బీసీలకు సకాలంలో రుణాలు అందించాలని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నాయకులు సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.కిరణ్‌కుమార్‌కి వినతిపత్రం అందించారు. తెలంగాణ ఉద్యమంలో బీసీలు అనేక మంది పాల్గొన్నారని, కానీ ప్రభుత్వం వారికి ప్రకటించిన రుణాలు మాత్రం పూర్తిస్థాయిలో అందించడంలేదని పేర్కొన్నారు. 2015-16లో మంజూరైన నిధులు ఇప్పటి వరకు విడుదల చేయలేదని తెలిపారు. 2016-17, 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రణాళిక కూడా నేటికీ విడుదల చేయలేకపోయారన్నారు. ఫీజు రీయింబర్సుమెంట్ కూడా సకాలంలో అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. డీఆర్వోని కలిసిన వారిలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దామర శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలిశెట్టి రామారావు, కార్యదర్శి మెరుగు రవీందర్, నాయకులు కొండి ప్రభాకర్, యెర్రా కామేష్, వంగా రవిశంకర్, బంటు నరేందర్, సందీప్, విజయ్ తదితరులున్నారు.



డీఆర్వోని కలిసి బీసీలకు రుణాలు అందించాలని కోరుతున్న భాజపా నాయకులు



ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న విద్యార్థులు

పర్యావరణంపై చిత్ర ప్రదర్శన

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: పర్యావరణంపై సింగరేణి సంస్థ ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను విద్యార్థులు, అధ్యాపకులు తిలకించారు. సోమవారం కొత్తగూడెం జీకేఓసీ వ్యూపాయింట్ వద్ద ఏర్పాటుచేసిన ఫొటో గ్యాలరీ, పర్యావరణ సంరక్షణ, పారామీటర్ పరికరాల పనితీరును బాధ్యులు విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించారు. డాక్యుమెంటరీని ప్రదర్శించారు. సుమారు నాలుగువందల మంది విద్యార్థులు, 50మంది ఉపాధ్యాయులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎస్ఓటూ జీఎం షాలెంరాజు, జీకేఓసీ పీఓ నారాయణరావు, ఓసీ మేనేజర్ కరుణాకర్‌రావు, డీవై మేనేజర్ సత్యనారాయణ, జె.శ్రీనివాసరావు, మేనేజర్(ఐటీ) శేషశ్రీ, సీనియర్ పీఓ అశోక్ పాల్గొన్నారు.

ప్రకాశవనంలో స్వచ్ఛ పక్వాడ

పీవీ కాలనీ(మణుగూరు), న్యూస్‌టుడే: మణుగూరు ఏరియా ప్రకాశవనం సిటూ కార్మిక వాడలో సింగరేణి అధికారులు సోమవారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏరియా అధికార ప్రతినిధి రేవు సీతారాం అధికారులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. కార్మికులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. అనంతరం మొక్కలు నాటి కార్మిక కుటుంబాలకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఏరియా అధికార ప్రతినిధి సీతారాం

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం: జీఎం



కోయగూడెం ఉపరితల గని కార్యాలయం ఆవరణను శుభ్రం చేస్తున్న జీఎం, అధికారులు

టేకులపల్లి (ఇల్లెందు), న్యూస్‌టుడే: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని ఇల్లెందు ఏరియా జీఎం లక్ష్మీనారాయణ సూచించారు. కోయగూడెం ఉపరితల గని కార్యాలయం ఆవరణలో సోమవారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయం ఆవరణలోనే చెత్తాచెదారాన్ని జీఎంతోపాటు అధికారులు, సిబ్బంది శుభ్రం చేశారు. జీఎంతోపాటు అధికారులు పెద్ద చీపుర్లు చేతబూని కార్యాలయ ఆవరణకు పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో అందరూ ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు, సిబ్బంది బహిరంగంగా చెత్త వేయడం విస్మరించాలని సూచించారు. స్వచ్ఛ కార్మికవాడల కోసం సివిల్ సిబ్బందితో సహా కార్మిక కుటుంబాలు పాల్గొని పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీవో వేణుగోపాల్, ఎస్వో జాకీర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: ఏరియాలోని జేకే కాలనీలో ఉన్న సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటలు నిర్వహిస్తున్న ప్రదేశానికి వెళ్లి అన్నం, సాంబారును స్వయంగా పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. సాంబరు చాలా పలుచగా ఎందుకు చేస్తున్నారని? నిర్వాహకులను ప్రశ్నించారు. విద్యార్థుల సంఖ్య అనుగుణంగా భోజనం నాణ్యతతో రుచికరంగా చేసి, వడ్డించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనాలను అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల వద్దకు వెళ్లి రుచికరంగా వంటలు ఉంటున్నాయనే విషయాలను ఆరతీశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ వంటలను చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నిర్మలారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టేకులపల్లి(ఇల్లెందు), న్యూస్‌టుడే: మండలంలోని కిష్టారం పాఠశాలతోపాటు గ్రామ అభివృద్ధికి సింగరేణి యాజమాన్యం కృషి చేస్తోందని ఇల్లెందు ఏరియా జీఎం కె.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కిష్టారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం పుస్తకాలు, సామగ్రి పంపిణీ చేశారు. జీఎం చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, సామగ్రి పంపిణీ చేయించారు. కార్యక్రమంలో పీవో వేణుగోపాల్, ఎస్వో జాకీర్, పీఆర్ ఇన్‌ఛార్జి పొట్టయ్య, సంక్షేమాధికారి విశ్రాంత్, ఎస్టేట్ అధికారి నాయక్, సర్పంచి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లిక్.. క్లిక్ మట్టి అంటకుండా.. మంచి ఆలోచన!

సాధారణంగా ద్విచక్రవాహనం నడిపే సందర్భంలో ప్రమాదం నుంచి కాపాడుకునేందుకు శిరస్త్రాణం ధరిస్తుంటాం. కానీ ఇక్కడ ఓ ట్రాక్టర్ డ్రైవర్ వినూత్నంగా ఆలోచించాడు. ఓ రైతు పొలంలో దమ్ము చేస్తుండగా పడే దుమ్ము, ధూళి, బురద తన కళ్లు, తలపై పడకుండా ఉండేందుకు రక్షణగా శిరస్త్రాణం ధరించి పనిని పూర్తి చేశాడు. గుండాల పంచాయతీ లింగగూడెం ఇటికాల చెరువు కింద ఓ రైతు పొలంలో సోమవారం అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు ట్రాక్టరుపై శిరస్త్రాణం ధరించి దమ్ము చేస్తున్న దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' తన ఛాయాగ్రాహకంలో బంధించింది.

– గుండాల, న్యూస్‌టుడే





ఎన్ఆర్ఐ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంలోని రోటరీలింబ్ సెంటర్‌లో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో యూత్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. – ఈనాడు, ఖమ్మం



బాణాసంచా కాలుస్తున్న తెదేపా శ్రేణులు

చంద్రబాబు శ్రమ ఫలితమే ఉప ఎన్నికలో విజయం: సండ్ర

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: తెదేపా పనితీరుకు రిఫరెండంగా భావించిన నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టారని తెదేపా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. నంద్యాల అసెంబ్లీ స్థానానికి నిర్వహించిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు విజయోత్సవం వేడుకలు నిర్వహించారు. సండ్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ.. నంద్యాలలో భారీ మెజారిటీతో విజయం సాధించిన భూమా బ్రహ్మానందరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమ ఫలితమే నంద్యాలలో తెదేపా విజయానికి కారణమని, ప్రతిపక్ష నాయకులు జగన్, రోజా నోరు అదుపు లేని మాటలే వారి పతనానికి దారితీశాయని అన్నారు. కార్యక్రమంలో కూరపాటి వెంకటేశ్వర్లు, ఏలూరి శ్రీనివాసరావు, కేతినేని హరీష్‌చంద్ర, గొడ్డెటి మాధవరావు, జైకర్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, చిత్తారు సింహాద్రి, ఎన్. శ్రీనివాస్, వాకదాని కోటి, తిప్పట్ల గోపాల్, మన్నేటి నాగేశ్వరరావు, భూక్యా బిక్షపతి రాథోడ్, కోలేటి రాధాకృష్ణ, ఎం. శ్రీనివాసరావు, దుద్దుకూరి సుమంత్, సరిపూడి సతీష్, చాగంటి శ్రీకాంత్, నల్లమల శ్రీను పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం తెదేపాపై ప్రజలకున్న విశ్వసనీయతను చాటిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తుళ్ళూరి బ్రహ్మయ్య అన్నారు. ఆంధ్రా అభివృద్ధి ప్రదాత చంద్రబాబు పనితీరును మెచ్చిన ఓటర్లు తెదేపా అభ్యర్థికి పట్టం కట్టారని సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



కేతినేనికి మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

సామాన్యుల అభివృద్ధి కోసమే శాస్త్ర, సాంకేతికతల వినియోగం

స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ రేణుకా చౌదరి

అశ్వాపురం, న్యూస్‌టుడే: సామాన్యుల అభివృద్ధి, సంక్షేమం కోసం శాస్త్ర, సాంకేతిక రంగాలు వినియోగపడేలా పార్లమెంటు స్టాండింగ్ కమిటీ బృందం కృషి చేస్తుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక, పర్యావరణ, అటవీ విభాగాల కమిటీ ఛైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. అశ్వాపురం మండలంలోని మిట్టగూడెం వద్దనున్న ప్రతిష్ఠాత్మక భారత అణుశక్తి విభాగానికి చెందిన భారజల ప్లాంటును 14 సభ్యుల బృందం సోమవారం సందర్శించింది. ఈ సందర్భంగా భారజల ప్లాంటు ఉన్నతాధికారులు రేణుకాచౌదరికి ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలను అందజేసి సాదరంగా ఆహ్వానించారు. తొలుత కేంద్ర పారిశ్రామిక భద్రతా బలగాలు ఆమెకు గౌరవ వందనం అందజేశారు. అనంతరం భారజల ప్లాంటులోని అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగులో సమావేశం మందిరంలో బృందం సభ్యులు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. భారజల ప్లాంటు ప్రత్యేకతలు, శాస్త్ర, సాంకేతికతలను గురించి ఉన్నతాధికారులు కమిటీకి వివరించారు. పర్యావరణం పరిరక్షణ, అటవీ అభివృద్ధి తదితర అంశాలపై చేపడుతున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ఈ సమావేశం సుమారు రెండు గంటల పాటు కొనసాగింది. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 1954 తర్వాత తమ కమిటీ బృందం పర్యటన జరపడం ఇదే ప్రథమమన్నారు. జిల్లాలోని ప్రతిష్ఠాత్మక పరిశ్రమల్లో తమ బృందం పర్యటించి ఆ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల అభివృద్ధి, సంక్షేమాలకు అవి వినియోగపడుతున్న తీరు, ఆ పరిశ్రమలు తీసుకుంటున్న చర్యలు తదితరాలపై పరిశీలన జరుపుతున్నట్లు వివరించారు. దీనిపై కమిటీ సభ్యులు సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. అటు తర్వాత పార్లమెంటు సభ్యులు భారజల ప్లాంటులోని సోలార్ విద్యుత్తు ప్లాంటు, ఎక్చేంజీ యూనిట్, సెంట్రల్ కంట్రోల్ రూం, కాప్టివ్‌పవర్ ప్లాంటు విభాగాలను సందర్శించారు. కార్యక్రమంలో భారజల బోర్డు అసోసియేట్ డైరక్టర్ వీకేఎం. పార్థిబన్, భారజల ప్లాంటు జీఎం జితేంద్ర శ్రీవాత్సవ, డిప్యూటీ జీఎం అరుణ్‌బోస్, సీఏవో అంజనీకుమార్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి. నవీన్‌కుమార్, ఏపీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. బృంద సభ్యుల పర్యటనలో మణుగూరు డీఎస్పీ అశోక్‌కుమార్, సీఐ మొగిలి, ఎస్సై పి. సంతోశ్ పోలీసు బందోబస్తును నిర్వహించారు.



వర్షంలో భారజల ప్లాంటును సందర్శిస్తున్న ఎంపీల బృందం

బూర్గంపాడు, న్యూస్‌టుడే: పార్లమెంటు స్టాండింగ్ కమిటీ జిల్లా పర్యటనలో భాగంగా బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ కాగితపు పరిశ్రమను బృందం సందర్శించింది. అనంతరం స్థానిక తాళ్లగొమ్మూరు గ్రామంలో గిరిజనులతో మాట్లాడారు. కాగితపు పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థ జలాలతో తాము ఇబ్బందులు పడుతున్నామంటూ ఆ ప్రాంతవాసులు ఈ సందర్భంగా రేణుకకు విన్నవించారు. ఈ ప్రాంతంలో ఐటీసీ డంపింగ్‌యార్డు ఉండటం వల్ల తాగునీరు, వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలపడంతో ఆమె అక్కడి డ్రైనేజీలో ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు. అనంతరం బృందం నాగినేనిప్రోలురెడ్డి పాలెం వద్ద పంట పొలాల్లో వ్యర్థజలాలతో పండుతున్న పంటలను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే స్థాయిలో నీటికాలుష్యం వెలువడకుండా చర్యలు తీసుకోవాలని కమిటీ ఛైర్‌పర్సన్ రేణుకా చౌదరి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తాము చేపడుతున్న కాలుష్యనియంత్రణ చర్యల గురించి పరిశ్రమ ఉన్నతాధికారులు కె. నాగహరి, అధికారులు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి వివరించారు. ఈ పర్యటనలో ఆమె వెంట కమిటీ సభ్యులు వందనాచవాన్, పంకజ్‌చౌదరి, ప్రసన్న ఆచార్య, శివాజీ. ఎ. పాటిల్, బాలసుబ్రహ్మణియన్, సుఖ్‌రామ్‌సింగ్‌యాదవ్, రంగసాయి రామకృష్ణ, విక్రమ్‌ఉసెండి, భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, కాలుష్య నియంత్రణమండలి, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



తాళ్లగొమ్మూరులో గిరిజనులతో మాట్లాడుతున్న రేణుకాచౌదరి

వైద్య సేవలు విస్తృత పరచాలి: కలెక్టర్

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో వైద్య సేవలు మరింత విస్తృత పరిచి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కలెక్టర్ లోకేశ్‌కుమార్ ఆదేశించారు. జడ్పీ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన జిల్లా ఆసుపత్రుల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో నూరు శాతం ప్రసవాలు జరిగేలా గర్భిణులను అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల ద్వారా చైతన్యపరిచి నమోదు చేయించాలన్నారు. విద్యార్థులకు శారీరక ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే బయటి రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు చేయాలని, అవసరమైతే ఏరియా ఆసుపత్రులతో పాటు ప్రధాన ఆసుపత్రులకు పంపాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవల్లో గతంలోకంటే మార్పు రావాలని, వైద్య సేవలు మరింత మెరుగుపడాలన్నారు. గ్రామాల్లో దోమలు నివారణకు నిరుపయోగంగా ఉన్న పాత బావులు, మురికి గుంతలను సత్వరమే మూసేయాలని డీపీఓను ఆదేశించారు. గర్భిణులకు అందిస్తున్న కేసీఆర్ కిట్, ఆర్థిక ప్రోత్సాహన్ని అర్హులైన వారందరికీ అందించాలన్నారు. మాతాశిశు కేంద్రాల్లో మహిళా వైద్యాధికారి తప్పనిసరిగా విధుల్లో ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఇటీవల డాక్టర్లను నియమించామని, ఇంకా ఇతర ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. సమావేశంలో శిక్షణ కలెక్టర్ హన్మంత్ కొడింబా, డీఆర్వో శివశ్రీనివాస్, డీఎంహెచ్ఓ కొండలరావు, జడ్పీ సీఈఓ మారుపాక నాగేశ్, డీపీఓ శ్రీనివాసరెడ్డి, జిల్లా మలేరియా అధికారి రాంబాబు, డీసీహెచ్ఎస్ మదన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లోకేశ్‌కుమార్ పక్కన జడ్పీ సీఈఓ నాగేశ్, డీఎంహెచ్ఓ కొండలరావు



హాజరైన వైద్యాధికారులు

Junior Inter

STUDY PLAN

Physics

ప్రతిభ

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,

  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$

  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}$ Nm^2 Kg^{-2}

2) $R = \frac{25}{3}$ J mol^{-1} k^{-1} = 2 Cal mol^{-1} k^{-1}

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}$ Wm^{-2} K^{-4}

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle (θ) = $\frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)

$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\,\Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2} at^2$, 'S' is NOT distance travelled

but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_s.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10×2 = 20 marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6×4 = 24 marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8×2 =16 marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!

జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం
– భర్తృహరి

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయ క్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... అమద్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం



ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం.. కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలు పెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!



● Exact = సరైనది
● సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!
– బి. రామారావు, నిజామాబాద్

ఎవరు భిన్నం?

a

b

c


ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క
2. Dream క
3. Elephant క
4. Eye క
5. Frog క
6. Stick క
7. Story క
8. Pen క

- కె.గోపాల పిళ్లై, సంత పేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?
– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE


జవాబులు: **ఒకే ఒకటి:** 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! **ఎవరుభిన్నం :** a

డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?
– షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

– ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి: జాక్టో



ఎంజీరోడ్‌లో ప్రదర్శనను నిర్వహిస్తున్న వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తు జాక్టో ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను నిర్వహించారు. సోమవారం కొత్తగూడెం రైల్వేస్టేషన్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శనను నిర్వహించారు. సంఘ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏటీఏ, టీటీఎఫ్ అధ్యక్షులు జయబాబు, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా సంఘ ఆధ్వర్యంలో అన్ని జిల్లాకేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. పాత పింఛన్‌ను పునరుద్ధరించే బాధ్యతను రాష్ట్రప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబరు 1న అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సామూహిక సెలవులను పెట్టాలన్నారు జేసీ రాంకిషన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు బిక్కులాల్, రత్నాకర్, వీరన్న, కమల, సరయ్య, శ్రీనివాస్, శంకర్, రాందాస్, రాములు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగ్రై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– బర్మీస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగ్రై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

మా — **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO — ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, మధ్యాహ్నం: 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, సాయంత్రం: 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకం

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు సూచించారు. వీటిని గాలి పీల్చే చేపలు అంటారు. ఇవి అనుబంధ శ్వాసాంగాలతో గాలిని పీల్చుతుంటాయి. అందువల్ల నీటి బయట కూడా చాలా సమయం బతుకగలుగుతాయి. ఇవి మాంసాహార చేపలు. వీటిలో కొవ్వు, ముళ్ళు చాలా తక్కువ. మాంసకృత్తులు, ఇనుము, అయోడిన్, విటమిన్లు ఎ,డి,ఇ,కె తోపాటు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలు ఉండదు.

ఆహారపు అలవాట్లు: ఇవి బతికి ఉన్న జీవులను ఆహారంగా తీసుకోవడానికి ఇష్టపడతాయి. అనుబంధ ఆహారం కూడా వీటికి అలవాటు చేయవచ్చు. పిల్ల దశలో ఎక్కువగా జంతు సంబంధ ప్లవకాలను, లార్వాలను తింటాయి. ఫింగర్‌లింగ్ దశ, పూర్తిగా పెరిగిన చేపలు చిరుకప్పలను, చిన్న చిన్న చేపలను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారాన్ని వేటాడి పట్టుకుని తినడం వీటికి ఇష్టం.



కొర్రమీను చేపలు

ప్రత్యుత్పత్తి: కొర్రమీను చేపలు జూన్-ఆగస్టు, నవంబర్-డిసెంబర్ మాసాల్లో సంతానోత్పత్తి జరుపుతాయి. ఇవి నీటిలో కలుపు మొక్కల మధ్య గుడ్లు పెడతాయి. గుడ్లు పెట్టడం, పిల్లల పరిరక్షణను ఆడ, మగ చేపలు కలిసి చేపడతాయి. గుడ్లు 1.2-1.5 మి.మీ. పరిమాణంలో పసుపు రంగులో ఉంటాయి. 24-35 గంటల్లో గుడ్ల నుండి పూర్తిగా ఎదగని చేప పిల్లలు వస్తాయి. గుడ్డు నుండి బయటికి వచ్చిన తొలిరోజు చేపపిల్ల 3.0-4.5 మి.మీ. పొడవు ఉంటుంది. 10 రోజుల్లో నారింజ రంగులోకి మారుతుంది. తరువాత శరీరం నలుపు, బూడిద వర్ణంలోకి మారుతుంది.

పెంపకం: కొర్రమీను చేపలను మోనోకల్చర్ (ఒకే జాతికి చెందిన చేపల పెంపకం) పద్ధతిలో పెంచుతారు. ఇవి అన్ని రకాల మంచినీటి కుంటల్లో పెరుగుతాయి. తక్కువ ఆక్సిజన్, తక్కువ లోతు ఉన్న నీటిలో కూడా వీటిని పెంచవచ్చు. నీరు పారే కాలువలు, పెద్ద జలాశయాల్లో కేజ్ చట్రాలను అమర్చి ఈ చేపలను విజయవంతంగా పెంచవచ్చు, చెరువులోని నీటిని తీసివేసి మళ్లీ చెరువును నింపే వసతి ఉన్నప్పుడు.. ఎక్కువ సాంద్రతలో చేప పిల్లలను వేసి అధికోత్పత్తి పొందవచ్చు, వేసిన చేప పిల్లల సంఖ్య, సరైన ఆహారం, నుంచి యాజమాన్య పద్ధతులను బట్టి ఉత్పత్తి ఉంటుంది. ఇవి సగటున 60-70 సెంటిమీటర్ల పొడవులో కనబడతాయి. సాధారణంగా 9 నెలల్లో 300-500 గ్రా., 11 నెలల్లో 500-800 గ్రా. తూకం పెరుగుతాయి. ఈ సైజు చేపలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది.

– న్యూస్‌టుడే, త్రిపురారం

పశుపోషణలో ఇప్పుడు చేపట్టాల్సిన చర్యలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమపంటగా సాగు చేసుకోవటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని సంగారెడ్డి పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రామారావు రాథోడ్ తెలిపారు. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగు చేసుకుని వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వచేసి భద్రపరుచుకోవాలన్నారు. ప్రస్తుతం పశుపోషణలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదురగాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తాచెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి. పశువుల్ని దూర ప్రాంతాలకు తరలించకూడదు.

దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్య పరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని పశువులకు మేపకూడదు. తప్పని పరిస్థితుల్లో ఎండబెట్టి మేపాలి. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలి.

పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మురుగు నీరు వెంటనే పోయేలా చూడాలి.

ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.

వర్షాకాలంలో పాకల్లో తేమఎక్కువగా ఉంటే ఫుట్‌రాట్‌వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. ఫుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్



త్వరలో మద్యం టెండర్ల జాతర

▌రెండేళ్లలో రూ.2345 కోట్ల అమ్మకాలు ▌దుకాణాలు దక్కించుకునేందుకు సిద్ధమవుతున్న వ్యాపారులు

వైరా, న్యూస్‌టుడే

ప్రభుత్వ ఖజానాకు సెప్టెంబరు నెల మొత్తం కిక్కే కిక్కు. ప్రస్తుతం కొనసాగుతున్న మద్యం దుకాణాల కాల పరిమితి సెప్టెంబరు ఆఖరుతో ముగుస్తుంది. అక్టోబరు 1 నుంచి కొత్త దుకాణాల కాలపరిమితి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరులో మద్యం టెండర్లను నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు పూర్తిచేయగా ఒకట్రెండు రోజుల్లో పాలసీని ఖరారు చేయనున్నారు. జిల్లాలో మద్యం వ్యాపారులు ఇప్పటికే సన్నద్ధమవుతున్నారు. 2015, అక్టోబరు నుంచి ప్రస్తుత దుకాణాలు కొనసాగుతున్నాయి. రెండేళ్ల కాలపరిమితికి దక్కించుకున్న వ్యాపారులు ఈ మేరకు దుకాణాలు నిర్వహిస్తున్నారు. వచ్చే నెలాఖరుతో ఈ కాల పరిమితి ముగియనుంది. మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు టెండర్లు నిర్వహించినప్పటికీ దరఖాస్తుల ఆధారంగా లాటరీ పద్ధతిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. ప్రస్తుతం నిర్వహించబోయేవి కూడా ఈ పద్ధతిలోనే నిర్వహించనున్నారు. ప్రస్తుతం రెండేళ్ల కాలపరిమితి కూడా అదే తరహాలో ఉండనుందని అధికారులు పేర్కొంటున్నారు. కాలపరిమితిపై నూతన పాలసీలో ప్రకటించనున్నారు.

కళ్లు తిరిగే ఆదాయం

మద్యం దుకాణాల టెండర్ల రూపంలో ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుతుంది. ఈ టెండర్ల ప్రక్రియలో ప్రభుత్వానికి ప్రతి అంశం రాబడి మార్గమే. ఇందులో పాల్గొనేందుకు చేసే దరఖాస్తుల రూపేణా కూడా ఆదాయం సమకూరుతుంది. ఇక లైసెన్సు ఫీజుల రూపంలో ఆర్థిక వనరులు భారీగా ప్రభుత్వ ఖజానాకు జమవుతున్నాయి. ఉదాహరణకు తల్లాడలో ఓ మద్యం దుకాణం కేటాయించినందుకు ఏడాదికి రూ.42 లక్షలను ప్రభుత్వానికి లైసెన్సు ఫీజు రూపంలో చెల్లించాల్సి ఉంది. ఇలా గడిచిన రెండేళ్లలో మద్యం దుకాణాల ద్వారా సమకూరిన ఆదాయం ఇలా ఉంది.

జిల్లా	మద్యం దుకాణాలు	లైసెన్సు ఫీజు ఆదాయం (రూ.కోట్లల్లో)
ఖమ్మం	68	28.08
భద్రాద్రి	76	33.14

మద్యం అమ్మకాలు (అక్టోబరు నుంచి సెప్టెంబరు వరకు)

సంవత్సరం	అమ్మకాలు (రూ.కోట్లల్లో)
2015-16	రూ.1175
2016-17	రూ.1170

(టెండర్ల కాలపరిమితి ముగింపునకు సెప్టెంబరు నెల మిగిలి ఉంది. ఈ నెలలో మరో రూ. 100 కోట్లు విక్రయించవచ్చని అంచనా.)

దరఖాస్తు డీడీల రూపంలో రూ.36 కోట్లు

మద్యం టెండర్లలో పాల్గొనేందుకు ఒక్కో దరఖాస్తుదారుడు రూ.50వేలను రుసుం చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించరు. దీనికితోడు లైసెన్సు ఫీజుకు పదిశాతం మరో డీడీని జతచేయాలి. లాటరీ తరువాత టెండర్ రానివారికి రూ.50 వేల డీడీని తిరిగి ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు జమచేస్తారు. టెండర్‌రాని వారికి 10 శాతం డీడీ తిరిగిస్తారు. ఇలా ఒక్కో టెండర్‌దారుడి ద్వారా రూ.50 వేలు జమైన రూపంలో ప్రభుత్వానికి సుమారు రూ.36 కోట్లు ఆదాయం సమకూరింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన మద్యం టెండర్లకు తిరిగి ఇవ్వని మొత్తం రూ.50 వేల నుంచి రూ.75 వేలకు పెంచారు. కానీ తెలంగాణ మద్యం విధానంలో ఈ మొత్తంను ఎంతవరకు అమలు చేస్తారనే అంశంపై వ్యాపారులు ఎదురుచూస్తున్నారు.

భారీ అమ్మకాలు

జిల్లాలో ఏటా అమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఉభయ జిల్లాలకు వైరాలోని మద్యం డిపో నుంచే మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. కొత్తగూడెంలో డిపో ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు ఏడాది నుంచి హడావుడి చేసినప్పటికి ఇప్పటివరకు ప్రారంభించలేదు. దీంతో స్థానిక డిపో నుంచే ఉభయ జిల్లాలకు అందిస్తున్నారు. గతంకంటే అమ్మకాలు ప్రతినెలా పెరుగుతుండటంతో కేవలం రెండేళ్లలోనే రూ.2345 కోట్లు విలువైన మద్యంను విక్రయించారు. సెప్టెంబరు మొదటి వారం నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభం కానుండగా 25వ తారీఖు వరకు పూర్తిచేస్తారు. అక్టోబరు 1నుంచి కొత్త దుకాణాలు ప్రారంభం కానున్నాయి.

రోడ్డు వెంట దుకాణాల ఏర్పాటుపై సందిగ్ధత

జాతీయ రహదారుల వెంట మద్యం దుకాణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయనే కారణంతో సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది. ప్రస్తుతం ఆబ్కారీ అధికారులు తెలుపుతున్న వివరాల ప్రకారం జాతీయ రహదారుల వెంట ఉండే గ్రామాల్లో 20వేల జనాభా కంటే తక్కువగా ఉంటే రోడ్డు నుంచి 220 మీటర్ల తరువాత దుకాణాలు ఏర్పాటుచేయాలి. 20వేల జనాభాకంటే ఎక్కువగా ఉంటే 500 మీటర్లలోపు దుకాణాలు ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు వీటినుంచి మినహాయింపు ఇచ్చారు. కానీ ఈ నిబంధనకు వెసులుబాటు ఉండేలా రాష్ట్రీయ రహదారులుగా గుర్తించేందుకు డీనోటిఫై ప్రక్రియ చేసే అంశంపై స్పష్టత లేదు.

పాలసీ ప్రకారం టెండర్లు

సోమిరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖమ్మం

సెప్టెంబరులోనే టెండర్లు జరగనున్నాయి. ప్రభుత్వం ప్రకటించే పాలసీ ప్రకారం నిర్వహిస్తాం. జాతీయ రహదారుల వెంట ఏర్పాటుచేసే దుకాణాలకు సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి అమలు చేయాల్సి ఉంటుంది. ఇతర విధివిధానాలు ఒకట్రెండురోజుల్లో తెలియనున్నాయి. వచ్చే నెల ఆరంభం నుంచే కసరత్తు ప్రారంభమవుతుంది.



నిమజ్జనానికి గణపతిని తీసుకొస్తున్న భక్తులు

ఇంకా కొలిక్కిరాని నిమజ్జన ఏర్పాట్లు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం పవిత్ర గోదావరి నదిలో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాల సందడి మొదలైంది. ఈ నెల 25న వినాయక చవితి పండుగ జరపుకోగా మూడోరోజే కొంతమంది చిన్నచిన్న విగ్రహాలను తీసుకొచ్చి నదిలో వదిలారు. సోమవారం భక్తులు తమ వాహనాలలో విగ్రహాలను తీసుకొచ్చి వాటిని కిందకు దించడానికి ఇబ్బంది పడాల్సి వచ్చింది. క్రేన్లను సరిపడా అందుబాటులో ఉంచాల్సి ఉంది. వచ్చే నెల మొదటి వారంలో ఎక్కువ సంఖ్యలో గణపతులను తీసుకొచ్చే వీలున్నందున ఆ స్థాయిలో ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ఇప్పటికీ ర్యాంపు నిర్మాణం పూర్తి కాలేదు. ఈ తరుణంలో వర్షం వస్తే తిప్పలు తప్పవు. రాత్రివేళలో నిమజ్జనోత్సవాలు జరిగే అవకాశం ఉన్నందున కరకట్ట వద్ద సరిపడా విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించాలి. గజ ఈతగాళ్లను లాంచీలను సిద్ధంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు. స్నానాల రేవులో పేరుకున్న బురదను తొలగించేందుకు సిబ్బంది నిమగ్నమయ్యారు.



స్నానఘట్టాలను శుభ్రపరుస్తున్న సిబ్బంది

ఇరువురి నేత్రాల దానం

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు మృతుల నేత్రాలను వారి కుటుంబాలు దానం చేసినట్లు సోమవారం ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి రాయపూడి అనంతపద్మనాభం తెలిపారు. బోనకల్లు మండలం రావినూతల గ్రామానికి చెందిన చన్నా నాగేశ్వరరావు(61) మరణానంతరం ఆయన నేత్రాలను కుమారుడు భానుప్రకాష్ దానం చేశారు. ఖమ్మం నగరం విజయనగర్ కాలనీకి చెందిన వాసికర్ల మురళీధర్(78) మృతిచెందగా ఆయన నేత్రాలను కుమారుడు శరత్‌బాబు దానం చేశారు. సేకరించిన నేత్రాలను హైదరాబాదులోని వాసన్ నేత్రనిధికి పంపినట్లు పద్మనాభం ఒక ప్రకటనలో వివరించారు.

30న పాల్వంచలో కేవీపీఎస్ జిల్లా మహాసభ

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) జిల్లా ప్రథమ మహాసభ ఈ నెల 30న పాల్వంచ పట్టణంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెంలో ఏర్పాటైన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు జిల్లాలు వేర్వేరుగా మారినా కేవీపీఎస్ నూతన జిల్లాలో బలంగా పనిచేస్తుందన్నారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలు సాగించి సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందులో భాగంగానే ప్రథమ మహాసభలో కొన్ని కీలకమైన నిర్ణయాలతోపాటు ఉద్యమ స్వరూప నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మేరుకు ముత్తయ్య, ఉపాధ్యక్షులు పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.